ANDHRA JYOTI. Vijayawada. Regd. No H. 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone : 4343

సంపుటి 8 :: సంచిక 182 | విజయవాడ, జనవరి 2, 1968 మంగళవారం | 6 పేజీలు 12 పైసలు

ANDHRA PRADESH NEWSPAPERS Abid Road. Hyderabad - A. P.

చందా రేట్లు

	పోస్టుద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ.2.

 శ్రీ వాణి సాహిత్య పజిల్స్
కీ సొల్యూషన్ - పజిల్ నెం. 2.

అడ్డము: 1 గోలకొండ దుర్గము. 5. జడది. 6. రవి. 7 ప్రతిభ 8 కతి 9. మురారి 13 దండి. 15 దాపు. 16. ఉడుపు. 18. గవాక్షము. 19 గిరిక 22 గత్త 23 తమవు

నిలువు: 1. గోపురము 2. కొంత 3 దుర్మతి 4 అధికారి. 5 జనము 7 ప్రతి 8 ఇవ్వడి 10. రాగపుడు 11 శిపుడు. 12 వేద 14 తటాగము. 17 వరి 19 గం 20. కత 21. పాపు

గమనిక: 5-1-68 "ఆంధ్రజ్యోతి" వారపత్రికలో మా పజిల్ నెం.3 ఆధారము నిలువు నెం. 4 కు ఒదులు నెం 5 అని అచ్చుపొరపాటు పడినది. సవరించుకోవలెను.

తిరుగుబాటు కాంగ్రెసు వాదులను తిరిగి చేర్చుకునే సమస్య

కొన్ని ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే అనుమతి నివ్వాలని కాంగ్రెసు మహాసభకు అనధికార తీర్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, జనవరి 1—

జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు అధికార అభ్యర్థులను వ్యతిరేకించిన తిరుగుబాటు కాంగ్రెసువాదులను తిరిగి సంస్థలో చేర్చుకొనడాన్ని ప్రతిపాదించే అనధికార తీర్మానాన్ని కాంగ్రెసు మహాసభలో ప్రతిపాదించడానికి ఆంధ్రప్రదేశ్ మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి నోటీసు ఇచ్చారు.

అట్టివారికి ప్రత్యేక పరిస్థితులలో పార్టీ నిర్మాణ బాధ్యతను మైనారిటీ పార్టీకి అప్పగించడానికి సెక్రటరీ బోర్డు అమోదంతోనే తిరిగి సంస్థలో చేరడానికి అనుమతి నివ్వాలని తీర్మానం సూచిస్తున్నది.

ఈ దిగువ పేర్కొన్న రెండు తీర్మానాలను చర్చకు పెట్టడానికి శ్రీ రంగారెడ్డి అనుమతి కోరారు.

"కాంగ్రెసు నుంచి బీ టి పోయి, పార్టీ అభ్యర్థులతో పోటీ చేసినవారు తిరిగి సంస్థలో ప్రవేశించడానికి కొన్ని ప్రత్యేక పరిస్థితులలో తప్ప అనుమతి నివ్వరాదని భారతజాతీయ కాంగ్రెసు తీర్మానిస్తున్నది. అట్టివారు కాంగ్రెసు ప్రయోజనాల సుస్థిరతకు అవసరమైతే, ప్లానింగ్ బోర్డు అమోదం పొందిన పిమ్మటనే తిరిగి పార్టీలో ప్రవేశించడానికి అంగీకరించాలి."

"ఇతర పార్టీలతో కలసి కాంగ్రెసు పార్టీ మిశ్రమ ప్రభుత్వాలను ఏర్పరిచినప్పుడు, మిశ్రమ ప్రభుత్వంలో కాంగ్రెసు ప్రధాన భాగస్వామిగా వున్నప్పుడు ప్రభుత్వ నిర్మాణ విధానంపై కూడా గీంధరాదని భారత జాతీయ కాంగ్రెసు తీర్మానిస్తున్నది."

అనధికార తీర్మానాలు

కాంగ్రెసు సంస్థ పునరుజ్జీవనం సమస్యను పరిష్కరించడానికి ఎన్. సి. రహస్య సమావేశం జరగాలని శ్రీ టి. పి. కొండయ్య నోటీసు ఇచ్చిన ఒక తీర్మానంలో పేర్కొన్నారు.

కాంగ్రెసుకు నిర్దిష్ట సిద్ధాంతం లేదని, పూర్తి కాలాన్ని వినియోగించే కార్యకర్తలు లేరని, కనుక కాంగ్రెసు కార్యకర్తలు, ప్రజలు నైతిక పతనానికి గురిఅవుతున్నారని శ్రీ కొండయ్య ఆ తీర్మానంలో వివరించారు.

డాక్టర్ వి.వి.ఎల్. నారాయణ (చిత్తూరు) ఒక తీర్మానంలో, కులం, మతంతో ప్రమేయం లేకుండా పౌరులందరి విషయంలోనూ ఇద్దరు భార్యలనుగాని, ఇద్దరు భర్తలనుగాని కలిగివుండడాన్ని నిషేధిస్తూ ఒక సరైన చట్టాన్ని చేయాలని విజ్ఞప్తిచేశారు.

మద్యపానం నిషేధం విషయంలో ప్రస్తుత "వ్యత్యాస" పరిస్థితిని వ్యతిరేకించి, పూర్తిగా దానిని తొలగించడం లేక దేశమంతటా సమర్థంగా అమలుజరపడం విషయమై సలహా నివ్వడానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని డాక్టర్ నారాయణ వేరొక తీర్మానంలో సూచించారు.

ఆహ్వానసంఘంలో సభ్యత్వం

నూరు రూపాయలు విరాళం ఇవ్వడం ద్వారా ఆహ్వానసంఘంలో ఏ వ్యక్తి అయినా సభ్యుడు కావచ్చునని కాంగ్రెసు మహాసభ ఆహ్వానసంఘం నేడు ప్రకటించింది.

అమెరికానుంచి ఇండియాకు 35 లక్షల టన్నుల ఆహార ధాన్యాల సప్లయికి దోహదమిచ్చే ఒప్పందంపై ఢిల్లీలో ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. జగన్నాథన్, అమెరికా ప్రతినిధి శ్రీ జోసెఫ్ ఎన్. గ్రీన్ సంతకాలు చేసినప్పటి చిత్రం

లోకంతీరు

"విష్‌యూ ఎ హ్యాపీ న్యూ ఇయర్!"

"అదేం పాడో నాకు తెలీదు గాని, కొత్త సంవత్సరానికి కొత్త చీర కొనమంటే కొన్నారు గాదు....."

మిశ్రమ ప్రభుత్వ నిర్మాణ విధానంపై కూడా శ్రీ పిడతల రంగారెడ్డిచే ప్రతిపాదన

ఇజ్రాయెల్, జోర్డాన్ సేనల మధ్య కాల్పులు

నూతన సంవత్సరం రోజున తొలి సంఘర్షణ

టెల్‌అవీవ్, జనవరి 1 —

జోర్డాన్, ఇజ్రాయెల్ దళాల మధ్య నేటి ఉదయం ఎనిమిది గంటలకు జోర్డాన్ నది ఇరువైపుల నుంచి కాల్పులు సాగినట్లు ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి ఒకరు ప్రకటించారు

కొత్త సంవత్సరం రోజునే ఇరుదళాల మధ్య జరిగిన తొలి సంఘర్షణ ఇది.

జోర్డాన్ నది తూర్పు వైపున వున్న జోర్డాన్ సేనలు భారీ పిరంగులతో, ఎత్తైన తీరంలో వున్న ఇజ్రాయెల్‌పై మొదటగా కాల్పులు ప్రారంభించగా, ఇజ్రాయెల్ సేనలు వెంటనే ఎదురు కాల్పులు జరిపినట్లు ఆ సైనిక ప్రతినిధి వివరించాడు.

గలిలీ సముద్రం, డెంకో ప్రాంతానికి మధ్య దాటలో వున్న డామియా వంతెనకు 25 కిలోమీటర్ల దూరంలో ప్రారంభమైన ఈ సంఘర్షణ ఇంకా కొనసాగుతున్నట్లు అయన తెలియచేశారు.

కాన్పూరు వద్ద రైలు ప్రమాదం

కాన్పూరు, జనవరి 1— ఇక్కడికి సుమారు 70 మైళ్ళలో టిర్‌జాణావద్ద అప్పర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు నేటి తెల్లవారుజామున ప్రమాదం సంభవించింది.

ఇంజన్, దాని తర్వాతవి ఆరు బోగీలు పట్టాలను తప్పినవి.

కాన్పూరు నుంచి సహాయంగా ఒక రైలును ప్రమాద స్థలానికి పంపారు. ఇంకా వివరాలు తెలియవలసి వున్నవి.

యు. పి. ప్రభుత్వం నుంచి ఎస్. ఎస్. పి. నిష్క్రమణ

పార్టీ జాతీయ కార్యవర్గ నిర్ణయం

లఖీమపూర్, జనవరి 1—

ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నుంచి తమ పార్టీ మంత్రులు ఉపసంహరించుకోవాలని నేడు సంయుక్త సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం నిర్ణయించింది.

ఎస్ ఎస్. పి. మంత్రులు త్వరలోనే రాజీనామాలను సమర్పించ గలరని భావిస్తున్నారు.

అమోదించిన కార్యక్రమాన్ని అమలుజరపడంలో సంయుక్త విధాయక్ దళ ప్రభుత్వం విఫలమయిన దృష్ట్యాను, గత నెల 29 వ తేదీన మోదినగర్‌లో పోలీసు కాల్పులవల్ల ఈ నిర్ణయం తైకొన్నట్టు పార్లమెంట్ సభ్యుడు, కార్యవర్గం సభ్యుడు అయిన శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ఎత్రికా ప్రతినిధులతో చెప్పారు.

అరికంగా ప్రయోజనంగాలేని ధూములను 60 శాతం కొలువునుంచి మినహాయించ గలనని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీనికూడా నెరవర్చలేదని అయన అన్నారు.

యు. పి. ప్రభుత్వంలో సంయుక్తసోషలిస్టుపార్టికి చెందిన ముగ్గురు క్యాబినెట్ మంత్రులు, ఇద్దరు ఉపమంత్రులు వున్నారు.

అబ్దుల్లా ద్వారా పాక్ నాయకులతో చర్చల యత్నం

జమ్ము పి. ఎస్. పి. నాయకుని విమర్శ

జమ్ము, జనవరి 1—

పాకిస్తాన్ నాయకులతో చర్చలు పునఃప్రారంభించడానికి షేక్ అబ్దుల్లాను తిరిగి పాకిస్తాన్‌కు పంపాలని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశిస్తున్నటు పత్రికలలో వచ్చిన వార్తలను పురస్కరించుకొని జమ్ము—కాశ్మీర్ ప్రజాసోషలిస్టు పార్టీ అధినేత శ్రీ ధన్‌రాజ్ బారోత్రా కేంద్రానికి విరిసన తెలిపారు.

షేక్ అబ్దుల్లాను గనుక పాకిస్తాన్ పంపించే పక్షంలో జాతి విద్రోహ శక్తులకు ప్రోత్సాహం కలిగించినట్లు కాగలదనే దీక్కడ కడుదల చేసిన ఒక ప్రకటనలో శ్రీ బారోత్రా అన్నారు. నెహ్రూ మరణానికిముందు 1964లో షేక్ అబ్దుల్లాను రావల్పిండి పంపినప్పుడు ఏర్పడిన అస్పష్టత పరిస్థితే తిరిగి ఏర్పడగలదని అయన అన్నారు.

భూతకాలం నుంచి మనం ఏమీ గుణపాఠం నేర్చుకోకపోతే ప్రభుత్వం తలపెట్టిన ఈ చర్యవల్ల 1964 సంఘటనలు పునరావృతం కావడమే గాక పాకిస్తాన్‌లో తిరిగి యుద్ధాన్ని తెచ్చిపెట్టగలదని అయన అన్నారు.

వీర సావర్కార్‌కు జాతీయ స్మారకం

కేంద్ర ప్రభుత్వానికి జనసంఘం నాయకుడు వాజ్‌పాయ్ విజ్ఞప్తి

కాలికట్, జనవరి 1— సుప్రసిద్ధ దేశభక్త నాయకుడు దామోదర్ సావర్కార్‌కు ఒక జాతీయ స్మారకం ఏర్పాటు చెయ్యాలని లోక్ సభలో జనసంఘం నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ కేంద్రప్రభుత్వానికి విన్నవించి విజ్ఞప్తి చేశారు.

"వీర సావర్కార్" అన్యాయంగా ప్రవేశం పూర్తిగా ఉపేక్షింపబడి ఉన్నదని అయన అన్నారు. మహోన్నత స్వాతంత్ర్య సమరయోధునికి స్మారక చిహ్నం నిర్మించడానికి ఈ ప్రదేశాన్ని ప్రభుత్వం సేకరించాలని అయన అన్నారు.

1908లో డాక్టర్ సావర్కార్ వ్రాసిన గ్రంథం '1857' (ప్రథమ భారత స్వాతంత్ర్య సమర చరిత్రకు మకుటాలు) అనువాదాన్ని ఆవిష్కరిస్తూ శ్రీ వాజ్‌పాయ్ పై విధంగా అన్నారు. డాక్టర్ సావర్కార్ గ్రంథాన్ని పోస్టల్ డిపార్టుమెంటు ఒక స్టాంపును విడుదల చేయాలని అయన అన్నారు. మహోన్నత స్థానం కాదని గౌరవించడంలో రాజకీయ విభేదాలు అడ్డు రాకూడదని అయన అన్నారు.

ఇండియా భవిష్యత్తుపై అపనమ్మకాలు

అనవసరమని అమెరికా రాయబారి బౌల్స్ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 1— ఆసియాలో అభివృద్ధి చెందిన దేశాలన్నిటిని ఇండియా చేరుకోలేదని, అందుకు దాని జాతీయ స్వభావమే కారణమని చెబితున్నదనే అభిప్రాయంతో తాను ఏకీభవించజాలనని ఇండియాలో అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ స్పష్టంచేశారు.

ఈ సందర్భంలో చెస్టర్ బౌల్స్ అమెరికా ఉదాహరణను ప్రస్తావించారు. కొన్నిరకాల క్రింద అమెరికా రిపబ్లికు సంబంధించి కూడా ఏకాభిప్రాయం లేదు. స్వాతంత్ర్యం పొందిన తరువాత కూడా ఇదే పరిస్థితి అయిన అన్నారు.

అమెరికా అభివృద్ధి మొట్టమొదట కొంత మందికొదిగా సాగినా తాము ఒక గొప్ప ఖండాన్ని సృష్టించామని అయిన అన్నారు. ప్రపంచంలో అత్యుత్తమమైన వర్గీకరణలు నెలకొల్పామని. యూరప్ నుంచి వచ్చిన నాలుగు కోట్ల మందికి ఆశ్రయం కల్పించామని, కొత్తకొత్తగా తమ గిల్ప కళలకు స్వప్నాలలో కూడా ఊహించని అవకాశాలు కల్పించామని చెస్టర్ బౌల్స్ అన్నాడు.

"అమెరికన్ రిపోర్టర్" జాతీయ సంచికలో ప్రచురించబడిన రాయబారి వివేదికలో చెస్టర్ బౌల్స్ పై విధంగా పేర్కొన్నారు. ఇండియా కూడా ఇటువంటి అభివృద్ధినే సాధించగలదన్న విశ్వాసాన్ని అయిన వెల్లడించారు.

కిటకలాది భారతీయులు తమ దేశపు ప్రాచీన దౌన్నత్యంపట్ల గర్వపడడంతోపాటు స్వూరి దైర్యంతో వెళ్లిపరిసే అధునాతన భావితరానికి బాటలు వేయడానికి తమ శక్తి యుక్తులను ఉపయోగించడానికి సంసిద్ధులుగా వున్నారని అయిన అన్నారు. అరిక, సమాజిక వ్యాపారంలో కూడిన అభివృద్ధి తత్వి నాదించాలని వారు ఎట్టదలతో వున్నారని అయిన అన్నారు.

'భాషా దురభిమానం మిక్కిలి ప్రమాదకరం'

ఈ సమస్యపై రాజీ ధోరణితో ప్రజలు వ్యవహరించాలని శ్రీ చవాన్ ఉద్బోధ

హైదరాబాదులో 28 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనకు ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, జనవరి 1 —

దేశంలో ఇటీవల తలెత్తిన భాషా ఆందోళన, మత సంబంధమైన అలరు దేశ ప్రజాస్వామ్యానికి మిక్కిలి ప్రమాదకరమని కేంద్ర హోం మంత్రి శ్రీ చవాన్ నేడు హెచ్చరించారు.

దేశ సమైక్యత అవశ్యకతను గుర్తించవలసిందిగా ప్రజలకు అయన ఉద్బోధించారు.

నేటి సాయంత్రం ఇక్కడ 28వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనకు ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ చవాన్ పై విధంగా అన్నారు.

లక్ష్యసాధనకు భాష కేవలం సాధనం మాత్రమేనని, అంతేకాని భాషఅనేది లక్ష్యం కాదని శ్రీ చవాన్ వివరించారు. దేశ సమైక్యత సాధనకు భాష అనేక విధాల ప్రయోజనకారి అని అయిన అన్నారు.

ఇండియా సమైక్యంగా వుండాలనేది ప్రజలందరి ఆకాంక్ష అని, దేశ భవితవ్యం సురక్షితంగా వున్నంతకాలం ఈ ఆకాంక్ష కొనసాగగలదని తాము విశ్వసిస్తున్నట్టు శ్రీ చవాన్ పేర్కొన్నారు.

తమ 30 నిమిషాల ప్రసంగంలో దేశ సమైక్యతను గురించి భాషా సమస్యపై కాంక్షియుతంగా వ్యవహరించవలసిన అవశ్యకత గురించి శ్రీ చవాన్ వివరించారు.

సాధ్యమైనంత శీఘ్రంగా హిందీ అధికార భాష కావాలని ఆకాంక్షించే వారిలో తాను నొకడనని, అనేకమంది ప్రజలు ఇదే విధంగా కోరుకుంటున్నారని, మరికొంత మంది ఇంగ్లీసు కొనసాగాలని వాంఛిస్తున్నారని శ్రీ చవాన్ చెప్పారు. అందువల్ల భాషా సమస్యపై హిందీ ప్రజలు, హిందీయేతర ప్రజలు సదభిప్రాయంతో రాజీ ధోరణితో వ్యవహరించాలని అయిన విజ్ఞప్తి చేశారు.

దాడి ఎ వాటిని లాగుకొని వెళ్ళారు బ్యాలెట్ పెట్టెల పేళ్ళను విప్పి పెట్టెలను దాలా దూరంలో పారవేసి పారిపోయారు.

పంజాబ్‌లో అధికార భాషగా పంజాబీ

జిల్లా స్థాయిలో అమలు చేస్తూ అధికార ప్రకటన

చండీఘర్, జనవరి 1— జిల్లా స్థాయిలో రాష్ట్ర అధికార భాషగా పంజాబీని నేడు పంజాబ్ ప్రభుత్వం అమలు చేసింది.

జిల్లా స్థాయిలో అన్ని అధికార వ్యవహారాలు నేటి నుంచి పంజాబీలో జరుగుతాయి

పంజాబీని స్పెసిఫైడ్ స్థాయిలో ఏప్రిల్ 13 నుంచి అమలు చేయడం జరుగుతుంది.

కేంద్రంతోను, ఇతర హిందీ రాష్ట్రాలతోను ఉత్తరాల ప్రత్యుత్తరాల నిర్వహణకు సంధాన భాషగా హిందీ వినియోగించవలసి గలదని రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది.

బ్యాలెట్ పెట్టెల అపహరణ

బొరంగాబాద్, జనవరి 1— సర్పంచిజిల్లాలోని ఒక గ్రామం నుంచి తాలూకా కేంద్రానికి తీసుకొని వెళ్ళే బ్యాలట్ పెట్టెలను ఏడుగురు నాయిని దోపిడీ దొంగలు అపహరించుకొని పోయారు. వారు ఆ బ్యాలెట్ పెట్టెలను కాపలా కాస్తున్న పోలీసులపై

విద్యార్థులలో ప్రబలిన క్రమశిక్షణా రాహిత్యం

అఖిల భారత విద్యా మహాసభ ఆందోళన

మద్రాసు, జనవరి 1— దేశంలో విద్యార్థుల మధ్య ప్రబలిన క్రమశిక్షణా రాహిత్యం ఎట్ట ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న అఖిల భారత విద్యా మహాసభ ఆందోళన వెలిబుచ్చింది. విద్యార్థులు తమ సమస్యలను ఆందోళనలలో వ్యక్తం చేయక ఆక్షేపార్హమైన విధానాలు ఉపయోగించాలని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

పబ్లిక్ రంగంలో ఒకే ఎరువుల కార్పొరేషన్

పరిశీలక బృందం సిఫారసు

న్యూఢిల్లీ, జనవరి 1— ప్రస్తుతం గల రెండు కార్పొరేషన్లను ఐదూరు ప్రభుత్వ రంగంలో ఒకే ఎరువుల కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయాలని పరిశీలక బృందం సిఫారసు చేసినట్టు తెలుస్తున్నది.

పెట్రోలు, కెమికల్స్ మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయ బృందం సిఫారసును ప్రస్తుతం పరిశీలిస్తున్నది. ఎరువుల రంగంలో ఏర్పడవలసిన కార్పొరేషనకు అధ్యక్షుడు చేత ఏడుగురు పూర్తి కాలపు డైరెక్టర్లు ఉండాలని వీరిలో ఇద్దరు ప్రభుత్వ ప్రతినిధులు ఉండాలని ఆ బృందం సూచించింది.

అలహాబాద్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుని అరెసు

అలహాబాద్, జనవరి 1— అలహాబాద్ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ జగదీశ్ చంద్ర దీక్షిత్‌ను ఎం పోలీసులు అరెస్టుచేశారు.

అయన విశేషాజ్ఞను ధిక్కరించినందుకు ఈ చర్య తీసుకున్నారట.

కమ్యూనిస్టు పార్టీ ఖండన

కలకత్తా, జనవరి 1— ప్రజాభిప్రాయం స్పష్టంగా వెల్లడయిన తర్వాత కూడా యునైటెడ్ ఫ్రంట్ కొత్తగా ఎన్నికలను అడ్డగిరించడానికు పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు పార్టీ విన్న కేంద్రంలో గల కాంగ్రెసు ప్రభుత్వాన్ని విమర్శించింది.

"ఇద్యమంలో అద్భుతమైన పాత్ర నిర్వహించి, కట్టడిద్దమైన హోమ్ మంత్రివర్గానికి వ్యతిరేకంగా స్పష్టమైన తీర్పు చెప్పినందుకు" రాష్ట్ర పార్టీ ఒక ప్రకటనలో పశ్చిమ బెంగాల్ ప్రజలను అభినందించింది.

సర్వేయర్-7 రోదసీ నౌక

త్వరలోనే ప్రయోగించడానికి అమెరికా సన్నాహాలు

వనదేవ (కాలిఫోర్నియా), జనవరి 1— అమెరికా శాస్త్రజ్ఞులు జనవరి మాసారంభంలో సర్వేయర్-7 రోదసీనౌకను ప్రయోగించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

చంద్రోపరితల పరిశోధనకు ప్రయోగించిన సర్వేయర్ రోదసీ నౌకలు చంద్రోపరితలం మీద దిగి, అక్కడి వేలను మాత్రం విజయవంతంగా పరిశోధించాయి. అయితే సర్వేయర్-7 రోదసీనౌక మన్నోన్నతమైనవర్తత ప్రాంతంలో సురక్షితంగా దిగగలదని భావిస్తున్నారు. అది పైకొబిలానికి ఉత్తరంగా 18 మైళ్ళలో చంద్రగోళం మీద దిగగలదని విశ్వసిస్తున్నారు.

సమ్మెలో పాల్గొంటున్న గ్రామోద్యోగుల నుంచి రికార్డులు స్వాధీనం

—నిజామాబాద్ కలెక్టర్ చర్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్ జనవరి 1—

ప్రత్యామ్నాయపు ఏర్పాటు చేయడానికి, నిజామాబాద్ కలెక్టర్ సమ్మె చేస్తున్న గ్రామాధికారుల నుంచి రికార్డుల నన్నింటిని స్వాధీనం చేసుకొన్నారు.

సమ్మె చేస్తున్న వరద్‌దాడుల కార్యాచరణ సంఘం ఒక ప్రకటనలో ఆందోళన పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని ఖండించింది.

ఆందోళన కొనసాగిస్తున్న గ్రామోద్యోగులను అభినందిస్తూ, ఆందోళన విజయవంతంగా సాగుతున్నట్టు కార్యకరణ సంఘం పేర్కొన్నది.

హిందీ, ఇంగ్లీసులతో ద్విభాషాపథకం

పథకానికి కాశ్మీర్ విద్యార్థి కాంగ్రెసు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 1— భాషా వివాదాన్ని లేకుండా చేయడానికి త్రిభాషా పథకం స్థానే, ద్విభాషా పథకాన్ని (హిందీ, ఇంగ్లీసు) ప్రవేశపెట్టాలని జమ్ము, కాశ్మీర్ విద్యార్థి సంఘ ప్రతినిధివర్గం నేడు ప్రధాని ఇందిరాగాంధిని కలుసుకొని విజ్ఞప్తి చేసింది.

ఈ ప్రతినిధివర్గానికి జమ్ము-కాశ్మీర్ విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కమల్ శర్మ నాయకత్వం వహించారు.

ఈ ద్విభాషా పథకంలో హిందీని మొదటి సామాన్యమివ్వాలని, హిందీయేతర రాష్ట్రాలు వ్యక్తిగతంగా హిందీని తమ అధికార భాషగా ప్రకటించే వరకు, ఇంగ్లీసును కొనసాగనివ్వాలని అయితే, వాడు హిందీని విస్మరించగా నేర్చుకొనాలని శ్రీ శర్మ వివరించారు.

మద్రాసు న్యాయశాఖ మంత్రి శ్రీ ఎస్. రామచంద్ర దివేదీ 31 వ తేదీన మాట్లాడుతూ, దేశ సాంఘిక, ఆర్థిక సమస్యలకు తగు పరిష్కారాలను కనుగొన వ్యుడే ప్రజలదైనందిన సమస్యలు తక్కువపడగలవని పేర్కొన్నట్టు మదురై వార్త.

శ్రీ నంబూద్రిపాద్‌పై కోర్టు ధిక్కరణ కేసు

జనవరి 9 న విచారణ

కొచ్చిన్, జనవరి 1— కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్‌పై కోర్టు ధిక్కరణ కేసు విచారణ జనవరి మూడవ తేదీకి మారుగా తొమ్మిదవ తేదీన జరుగుతుంది. ముఖ్యమంత్రి తమ న్యాయవాది ద్వారా చేసుకొన్న అభ్యర్థనను పురస్కరించుకొని ఈ కేసునుతొమ్మిదవ తేదీకి వాయిదా వేయడానికి కేరళ హైకోర్టు ఫుల్ బెంచి అనుమతి ఇచ్చింది.

1968 జనవరి 2 మంగళవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
పుష్య శుద్ధ విదియ
విదియ: ఉ॥ 6.52 తదియ: తె॥ 5.53
శ్రవణం: తె॥ 1.30
వర్జ్యం: ఉ॥ 8.34 నుంచి 1.10 వరకు

1968 జనవరి 3 బుధవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
పుష్య శుద్ధ చవితి
చవితి: తె॥ 5.39 ధనిష్ఠ: తె॥ 4.48
వర్జ్యం: ఉ॥ 8.38 నుంచి 10.10 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

ఆత్యయిక పరిస్థితి

అయిదేళ్లకు పైగా అమలులో వున్న ఆత్యయిక పరిస్థితి ఈ నెల 10 వ తేదీ నుంచి నుంచి రద్దు కానున్నది. దేశ ప్రజలకు నూత్న సంవత్సరం కానుకగా ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

చైనా దురాక్రమణ 1962 అక్టోబరులో జరిగింది. ఆ వెను వెంటనే ప్రభుత్వం ఆత్యయిక పరిస్థితిని ప్రకటించింది. ఇండియా, చైనాల మధ్య ప్రత్యక్ష యుద్ధం నెల రోజుల లోనే ముగిసిపోయినా చైనా దురాక్రమణ మాత్రం తొలగి పోలేదు. ఆనాడు ఆక్రమించిన భారత భూభాగాల నుంచి అది నిష్క్రమించ లేదు. ఇంతేకాదు; ఎప్పటికప్పుడు అది సరి హద్దులలో ఉద్రిక్తతను పెంచుతూ నే వుంది.

చైనా దురాక్రమణ జరిగిన సందర్భం లోనే పాకిస్తాన్ పీకింగ్ ప్రభుత్వంతో ఇండియాకు వ్యతిరేకంగా చెలిమిచేసింది. 1965 లో ఇండియా భూభాగంపై పాకిస్తాన్ దురాక్రమణ కూడా చేసింది; నాటికి నేటికి మనం చైనా, పాకిస్తాన్‌ల నుంచి ద్విముఖ ప్రమాదాన్ని ఎదుర్కోవలసి వచ్చింది.

ఈ అన్ని కారణాలవల్ల ఆత్యయిక పరిస్థితిని తొలగించడం భారత ప్రభుత్వానికి సాధ్యంకాలేదు. దాన్ని రద్దుచేయాలని ప్రతిపక్షాలన్నీ ఒత్తిడి తీసుకువచ్చాయి. దాన్ని ఆసరా చేసుకుని దేశరక్షణ నిబంధనలను ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నట్టు ఆరోపణలు కూడా వచ్చాయి. ఈ ఒత్తిడి, ఆరోపణల ఫలితంగా ప్రభుత్వం దేశరక్షణ నిబంధనలను పరిహద్దు ప్రాంతాలలోను, మరి కొద్దిచోట్ల తప్ప మిగతా దేశంలో చాలవరకు ఇదివరకే ఉపసంహరించి వేసింది. ఇప్పుడు కొనసాగుతున్న ఆత్యయిక పరిస్థితిగాని, అమలులోవున్న దేశ రక్షణ చట్టంగాని నామమాత్రమే.

ఈ నామమాత్రపు ఆత్యయిక పరిస్థితిని సయితం ఇప్పుడు తొలగించడానికి ప్రభుత్వం నిశ్చయించింది. దీనివల్ల ఇంతవరకు ఉపసంహరణ స్థితిలోవున్న రాజ్యాంగ ప్రాథమిక స్వత్వాలు కొన్ని పునరుద్ధరించబడతాయి. నియంతృత్వంవున్న దేశాలలో సరే. కాని, ప్రజాస్వామ్య దేశాలలో కలకాలం ప్రాథమిక స్వత్వాలను ప్రజలకు లేకుండా చేయడం చాలా అసహజం, అవాంఛనీయం. అందువల్ల అవి పునరుద్ధరణ కావడం సంతోషించదగిందే. అయితే దేశరక్షణ చట్టం మాత్రం మరి ఆరు నెలల వరకు కొనసాగుతుంది. ఆ తర్వాత దాన్ని కూడా రద్దు చేయనున్నారు.

ఆత్యయిక పరిస్థితిని రద్దు చేసినప్పటికి దేశానికి బాహ్య, అంతరంగిక ప్రమాదాలన్నీ తొలగి పోతున్నట్టు చెప్పలేము. నాగవిద్రోహ సమస్య, మిజో సమస్య ఇంకా అలాగే వున్నాయి, చైనా, పాకిస్తాన్‌ల ప్రమాదం అలాగే వున్నది, షేక్ అబ్దుల్లా విడుదల జరిగితే కాశ్మీర్‌లో పరిణామాలు ఎలా వుంటాయో చెప్పలేము, దేశంలో అధికారభాషా సమస్య తీవ్రమైన ఉద్రేకాలకు కారణమైంది. తమిళనాడు వేర్పాటు ఉద్యమాన్ని ప్రారంభించ గలమని శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్ వంటివారు బెదరిస్తున్నారు; దేశంలో విచ్ఛిన్నకర ధోరణులు ఎక్కువౌతున్నవే తప్ప ఔదాసీన్యం వహించడానికి తగు పరిస్థితులు లేవు.

అందువల్లనే చట్ట వ్యతిరేక చర్యల నిరోధానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఒక బిల్లును ప్రవేశపెట్టి పార్లమెంటు నుంచి ఆమోదాన్ని పొందింది. దీన్ని పార్లమెంటులో ప్రతిపక్షాలన్నీ ఏకగ్రీవంగా వ్యతిరేకించాయి. కొత్త చట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని వాటివిమర్శ. కాని, హోం మంత్రి స్పష్టం చేసినటు ఈ చట్టం కొన్ని ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొనె చేయడం జరిగింది.

దేశంలో కొంత భాగం ఇతరులకు ధారాదత్తం చేయాలని, లేదా వేరుపడిపోవాలని ప్రచారం చేయడాన్ని మాత్రమే ఇది నిరోధిస్తుంది. అందువల్ల ఈ రెండు వాదాలను వ్యతిరేకించే రాజకీయ పక్షాలేవీ ఈ చటానికి భయపడ వలసిన పనిలేదు. దాని అమలులో కేంద్ర ప్రభుత్వం కడుజాగరూకతతో వ్యవహరిస్తుందనికూడా హోం మంత్రి హామీ ఇవ్వడం గమనార్హం.

ఏమైనా, ఆత్యయిక పరిస్థితిని రద్దు చేయడంతో ప్రారంభమౌతున్న నూత్న సంవత్సరం దేశానికి శుభావహంగానే పరిణమించ గలదని ఆశించవచ్చు.

హానోయ్ ప్రకటన

నూత్న సంవత్సరం మరొక ఆశాజనకమైన సూచనతో ప్రారంభమైంది. అమెరికా విమానాల దాడులను బేషరతుగా నిలిపివేసే చర్చలకు తాను అంగీకరించగలనని ఉత్తర వియత్నాం ప్రకటించింది.

ఏళ్ళ తరబడి ఎడతెగు లేకుండా కొనసాగుతున్న వియత్నాం యుద్ధం 1967 అంతం కానున్న సమయంలో మరొక ప్రమాదఘట్టంలో పడింది. లావోస్, కంబోడియాలకు కూడా యుద్ధాన్ని విస్తరించడానికి అమెరికా తొందర పడుతున్నట్టు కనిపించింది.

ఉత్తర వియత్నాంపై బాంబుల ప్రయోగాన్ని కొనసాగించడానికి అమెరికా చెబుతున్న సాకు ఒకటే: బాంబుల దాడిని నిలిపివేయడానికి అమెరికా సిద్ధమే. కాని, దానికి ముందు ఉత్తర వియత్నాం కూడా చర్చలకు సమ్మతిస్తున్న స్పష్టమైన సూచన రావాలి. చర్చలకు తాను అంగీకరిస్తున్నటు ఉత్తర వియత్నాం ఇదివరలో పెక్కుసార్లు సూచించకపోలేదు. బాంబింగ్‌ను నిలిపివేస్తే ఉత్తర వియత్నాంను చర్చలకు ఒప్పించవచ్చునని ఇండియాతోసహా పెక్కుదేశాలు ప్రకటించకపోలేదు. ఉథాంట్ వంటి ప్రముఖులు కూడా ఇదే అభిప్రాయాన్ని వెల్లడించకపోలేదు. అయినా, అమెరికా వీటిని ఖాతరు చేయకుండా బాంబింగ్‌ను సాగిస్తున్నది.

ఇప్పుడు హానోయ్ ప్రభుత్వం చేసిన ప్రకటన పూర్వపు సూచనల కంటె విస్పష్టంగా వున్నది. బాంబింగ్‌ను శాశ్వతంగా మానివేయాలని ఈ ప్రకటనలో షరతు లేదు. ఇంతేకాక, బాంబింగ్‌ను మానివేస్తే ఉత్తర వియత్నాం వెంటనే చర్చలకు సిద్ధం కాగలదని హామీ కూడా వున్నది. ఈ రెండు విషయాలను మొదటిసారిగా హానోయ్ ప్రకటించింది.

అందువల్ల అమెరికా ఉత్తర వియత్నాంపై యుద్ధాన్ని విరమించడానికి ఈ ప్రకటన ఒక చక్కని అవకాశాన్ని కల్పిస్తున్నది. దక్షిణ వియత్నాంను కమ్యూనిస్టుల బారినుంచి రక్షించడం సంగతి ఏమైనా, ఉత్తర వియత్నాంను బాంబుల దాడులకు గురిచేయడం అమానుషచర్యగా పెక్కు దేశాలు భావిస్తున్నాయి. యుద్ధాన్ని విస్తరించడానికి అది నాంది కాగలదని భయపడుతున్నాయి. అమెరికాలో సయితం యుద్ధ వ్యతిరేకత పెరిగిపోతున్నది. కనుక, హానోయ్ నుంచి వెలువడిన ఆశావహ సూచనను యుద్ధ విరమణకు మహదవకాశంగా అమెరికా వినియోగించుకొనడం శ్రేయస్కరం.

తనదాకా వస్తేకాని...

ఇన్ని కంతులు కోశాను కాని, నాకంతి అంతనొప్పి మరేదీ లేదన్నాడట వెనకటికొకడు. వాడిని పోలిన వారే సంయుక్త సోషలిష్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం జోషీ.

లోహియా నగర్‌లో జరుగుతున్న ఎస్.ఎస్.పి. మహాసభలో ఒక ఒరియా సభ్యుడు సుదీర్ఘంగా ప్రసంగిస్తుంటే శ్రీ జోషీ అడ్డుపడ్డారట, దానితో సభలో గందరగోళం బయలుదేరింది. ఒరియా సభ్యుడిని మిగిలిన సభ్యులు వెనకవేసుకు వచ్చి గొడవ చేశారు. ఇది సహించరానిదని శ్రీ జోషీ అనడం ఇంకా గొడవకు కారణమైంది.

అందుకే తనదాకా వస్తేకాని, తలనొప్పి బాధ తెలియదనే సామెత పుట్టింది. పార్లమెంటులోను, వెలుపల అల్లర్లకు, ఆగడాలకు ఎస్.ఎస్.పి. పెట్టింది పేరు. పార్లమెంటులో బహిష్కరణలకు, వాకౌట్లకు, గందరగోళానికి దాని సభ్యులదే బహుశా అగ్రతాంబూలం. ముఖ్యంగా రాజ్యసభలో శ్రీ రాజ్ నారాయణ్ చేసే ఆర్భాటం కారణంగా "ఇది రాజ్యసభా? రాజ్ నారాయణ్ సభా?" అని సభ్యులు విస్తుపోతూ వుంటారు.

లోహియా నగర్‌లో స్వానుభవం తర్వాత నైనా ఎస్. ఎస్ పి అధ్యక్షుడు తనపార్టీ సభ్యులకు మరికొంత మర్యాదను, మన్ననను నేర్పుతారేమో చూడాలి.

వేదకాలంలో ఉగాది తీరుతెన్నులు

వేదకాలంలో వాతావరణంలో సూర్యగమనాన్ని అనుసరించి సంవత్సరం ఏర్పడింది. చాంద్రాయణం ప్రకారం దాన్ని కొలిచేవారు. వేదకాలంలో మొట్ట మొదటిసారిగా సౌరమాన సంవత్సర ప్రసక్తి సామవేదంలో వుంది దానిప్రకారం మార్చుడు 27 నక్షత్రాలలోను ఒక్కొక్క దానిలో 13½ రోజులపాటు వుంటాడు. దానిప్రకారం సంవత్సరానికి 360 రోజులు. అయితే, సంవత్సరానికి 360 రోజులంటె అయిదు రోజులు తక్కువవి తర్వాత గ్రహించబడింది. ఈ లోటును భర్తీ చేయడానికి అధిక మాసాలు, మహామాసాలు తగిపెట్టబడ్డాయి ఇవి ప్రతి అయిదు సంవత్సరాలకు వస్తాయి. అప్పటివరకు వారాల సంగతి ఎవ్వరూ ఆలోచించలేదు. తరిగి ఉద్రదుని వ్యక్తిగతమైన ప్రకారం నెలను కొలిచేవారు. ఇక వారాన్ని, వారంలోని రోజులను కనిపెట్టింది క్రీస్తుశకం రెండవ శతాబ్దంలో.

సంవత్సరంలో కూడా మార్పులు జరిగాయి, ఆర్యులు ద్రావిడ సంప్రదాయాలు ముగిసిన తర్వాత అలాంటి శాస్త్రీయపద్ధతులపై అప్పటివారు దృష్టి కేంద్రీకరించారు. సూర్య, చంద్ర గమనాల మధ్య పొంతన కనిపించనందున భూపరిభ్రమణాన్ని పరిశీలనలోకి తీసుకున్నారు. ఇందువల్ల సంవత్సరాది ఒకప్పుడు ఒక నక్షత్రం, మరొకప్పుడు మరొక నక్షత్రం లోను వచ్చేది. అందువల్ల, దలిగా లాగా లగ్గి, అమావాస్య కాలం పారంభమయ్యే ఉప్పుడు కొత్త సంవత్సరం ప్రారంభించాలని ఋగ్వేదంలో పేర్కొనబడింది. అందువల్ల అమరాలు కాలంలోని మొదటి రోజు సంవత్సరాదిగా అప్పట్లో ప్రకటించుకుంటుంది, సంవత్సరాదిని ఋగ్వేదంలో "గాది"గా పేర్కొన్నారు.

వసంత ఋతువుతో వత్సరాది

వసంత ఋతువులోనే కొత్త సంవత్సరాది అని కొందరి నమ్మకం. కనుకనికి యజుర్వేద సంహితలో పేర్కొన్న వసంతోత్సవం సంవత్సరాది అన్నమాట, పాలుణ పూర్ణిమ సంవత్సరాది అని తైత్తిరీయ సంహిత చెబుతున్నది.

ప్రాచీన భారతీయ సంప్రదాయంలోని తొమ్మిదవ నెల మొదటి రోజు కొత్త సంవత్సరాది అని కొందరి నమ్మకం. పోతే, శ్రీ యాకోబి అనే విద్వాంసుడు వర్షాకాలంతో పాత సంవత్సరం పోయి, పల్గుణి నక్షత్రంతో కొత్త సంవత్సరం ప్రారంభమవుతుందని, ఋగ్వేదంలో పేర్కొనబడినట్టు వివరించాడు.

దీన్ని అంతటికి బట్టిచూస్తే, వేదకాలంలో కొత్త సంవత్సరం అనురాధకాలంలో ప్రారంభమయ్యేదని తెలుస్తుంది. అయితే, ఇది భూ పరిభ్రమణంలో వచ్చిన మార్పులతోపాటు మారుతూ వచ్చింది.

ఇందువల్ల, ఇండియాలోని వివిధ ప్రాంతాలలో వివిధమైన సమయాలలో కొత్త సంవత్సర ప్రారంభమవుతుంది. ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్రాలలోను, ఉత్తర భారతదేశంలోని చాలా ప్రాంతాలలోను కొత్త సంవత్సరం వసంతఋతువులో ప్రారంభమౌతుంది. బెంగాల్, ఎంతాబీ, అస్సాం, కేరళ, తమిళనాడులలో రెండు నెలల తర్వాత వైశాఖ మాసంలో కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. గుజరాత్, మార్వార్‌లలో కొత్త సంవత్సరం కొత్త అమావాస్యనాడు ప్రారంభమవుతుంది.

కొత్త సంవత్సరంలో ఎవరైనా ఏదో "కొత్త" కోసం ఎదురుచూడ్డం సహజం. అర్థాలు సంవత్సరాదిని అత్యంత వైభవంగా జరుపుకునేవారు. ఆనాడు యజ్ఞం చేసేవారు. యజ్ఞాన్ని చేయించిన పురోహితునికి చాలా ప్రాధాన్యం వుండేది. ఆనాడు ఇంటి ముంగిట పోచలతిని నాటేవారు, దీపసంబే నోమరసం తీసేవారు; ఈ మొక్క ఆరోగ్యానికి, దీర్ఘాయువుకు తోడ్పడుతుందని వారు భావించేవారు. కొత్త ఆశలతో, కొత్త ఆశయాల కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. గతాన్ని విస్మరించి, ప్రతివారు ముందుచూపుతో భవిష్యత్తులోకి తొంగిచూస్తారు.

కొత్త సంవత్సరంలో ప్రతిరోజు, ప్రతిరాత్రి, ప్రతి ప్రభాతం మధురంగా వుండాలని కోరే ఒక శ్లోకం వేదాలలో వుంది. సూర్యుడు ప్రకాశమానంగా వుండాలని, వంటలు బాగా వండాలని, కొత్త వంటలు రావాలని వారు కోరుకునేవారు. "నేను నూరు సంవత్సరాలు చూడాలి; నూరు సంవత్సరాలు జీవించాలి, నూరు సంవత్సరాలు వింటూ వుండాలి." అని ప్రార్థించే ఒక శ్లోకం ఇప్పటికీ హిందువులలో వాడుకలో వుంది, సంవత్సరాది వాడు కొత్త వస్త్రాలు ధరించాలి. కొత్త వంట చేయడం తప్పనిసరి. కొత్త ధాన్యాలను, కొత్త కూరగాయలను, కొత్త పప్పు ధాన్యాలను తప్పని సరిగా అనాదు రుచి చూడాలని కోరేవారు.

ఒక రకమైన పువ్వు, బెల్లం, పుల్లని పండు ముక్కలుగా తరిపి, పచ్చడి తయారుచేసి, అనాదు రుచి చూడ్డం చాలా ప్రాంతాలలో సంప్రదాయం.

పాశ్చాత్య దేశాలలో కొత్త సంవత్సరం జనవరి 1వ తేదీన, కొత్త ఆర్థికసంవత్సరం ఏప్రిల్ 1వ తేదీన ప్రారంభమౌతాయిగాని అన్యులకు మాత్రం రెండు ఒకే రోజున ప్రారంభమయ్యేవి. పాతకాలపు పుస్తకాలకు స్వస్తిచెప్పి కొత్తవాటిని అనాదు ప్రారంభిస్తారు. సంవత్సరాదినాడు వర్తకులు తమ కాతాపుస్తకాలను పూర్తిచేసి, వాటిని రాజవాడికి తీసుకువెళ్ళాలని, అక్కడ వారి పుస్తకాలను ప్రభుత్వాధికారులు తనిఖీచేయాలని కొటిల్యుని అర్థశాస్త్రం పేర్కొంటున్నది. పూర్వం ఈ రోజున ప్రభుత్వాధికారులు, వర్తకులు కూడా తమ కాతాపుస్తకాలను పూర్తిచేయడానికి రోజల్లా శ్రమపడేవారు.

మద్రాసులో తమిళ భాష ద్వితీయ సదస్సు

మద్రాసు జనవరి 1— అంతర్జాతీయ తమిళ భాషా ద్వితీయ సదస్సు మూడవ రోజుకంటి ఏడవతేదీవరకు ఇక్కడ జరుగుతాయి.

ఈ సదస్సుకు ఇండియన్ యూనియన్ అధ్యక్షుడు డాక్టరు జాకీర్‌హుస్సేన్ ప్రారంభోత్సవం జరుపుతాడు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై అధ్యక్షతన జరిగే ఈ సదస్సుకు కనీసం అరమిలియన్ మంది హాజరవగలరని భావించడం జరుగుతున్నది.

తమిళ పరిశోధన, అంతర్జాతీయ సంఘం మద్రాసు ప్రభుత్వం ఆధ్వర్యాన ఈ సదస్సు జరుగుతున్నది.

ప్రపంచం నలుమూలల నుంచి అయిదు వందల మంది ప్రతినిధులు మద్రాసు సదస్సుకు హాజరవుతారు.

మద్రాసులో తమిళ భాష ద్వితీయ సదస్సు

మద్రాసు జనవరి 1— అంతర్జాతీయ తమిళ భాషా ద్వితీయ సదస్సు మూడవ రోజుకంటి ఏడవతేదీవరకు ఇక్కడ జరుగుతాయి.

ఈ సదస్సుకు ఇండియన్ యూనియన్ అధ్యక్షుడు డాక్టరు జాకీర్‌హుస్సేన్ ప్రారంభోత్సవం జరుపుతాడు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై అధ్యక్షతన జరిగే ఈ సదస్సుకు కనీసం అరమిలియన్ మంది హాజరవగలరని భావించడం జరుగుతున్నది.

తమిళ పరిశోధన, అంతర్జాతీయ సంఘం మద్రాసు ప్రభుత్వం ఆధ్వర్యాన ఈ సదస్సు జరుగుతున్నది.

ప్రపంచం నలుమూలల నుంచి అయిదు వందల మంది ప్రతినిధులు మద్రాసు సదస్సుకు హాజరవుతారు.

వార్తలలోనివ్యక్తి

బ్రిటన్ ఆశ్రయం కోరిన రష్యన్ పౌరుడు

అజీజ్ బెలగ్-జాదే

స్వేచ్ఛమైన రష్యా తిరిగి వెళ్ళడానికి నిరాకరించి, ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయంలో రక్షణ కోరిన సోవియెట్ పౌరుడు శ్రీ అజీజ్ బెలగ్-జాదే మన దేశానికి కొత్తవాడు కాడు. 1961 లో జాదే ఢిల్లీ యూనివర్సిటీలో విద్యార్థినాటికి మనదేశం వచ్చాడు. అక్కడ రెండుసంవత్సరాలపాటు హిందినేర్చుకుని రష్యాలోని ఒక విద్యాసంస్థలో హిందీ నేర్పడానికి అక్కడికి తిరిగి వెళ్ళాడు. వ్యక్తిగత స్వేచ్ఛ స్వాతంత్ర్యాల విషయంలో రష్యాలోను, ఇండియాలోను గల వ్యవస్థలమధ్య తేడాను వ్యయంగా చూపిన జాదేను రష్యా నుంచి వెళ్ళిపోవాలని అనిపించివుంటుంది.

జాదే ఇండియాకు తప్పించుకువచ్చిన చరిత్ర కూడా కుతూహలకరమైనదిగా వుంది. డిసెంబర్ 11 వ తేదీన ముగ్గురు పశ్చిమదేశాల పోలియెట్ యువజన ప్రతినిధివర్గానికి నాయకుడుగా ఆయన ఇండియా వచ్చాడు. వీరు మకాము ఢిల్లీలోని రంజిత్ హోటలులో మకాంపెట్టారు. డిసెంబర్ 19వ తేదీ రాత్రి జాదే హోటల్‌కు తిరిగి రాకపోయేసరికి మిగిలిన ఇద్దరు సహచరులు ఆందోళనపడి ఈ విషయాన్ని ఢిల్లీలోని సోవియెట్ రాయబార కార్యాలయానికి తెలియజేయగా, వారు ఇండియా ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు.

ఈలోగా జాదే బ్రిటిష్ హైకమిషనర్ కార్యాలయానికి పోయాడు. తనకు బ్రిటన్‌లో ఆశ్రయం మిస్తుంటవలసిందిగా కోరాడు. అక్కడి నుంచి వచ్చి అరగంటలోపలికి అతడు అమెరికా రాయబార కార్యాలయానికి వెళ్ళి, వారి ఆశ్రయం కోరాడు. ఈలోగా బ్రిటిషు హైకమిషనర్ కార్యాలయంవారు తమ ప్రభుత్వంతో సంప్రతించి, జాదే లండన్, వెళ్ళడానికి దాని అనుమతి సంపాదించారు.

అమెరికా రాయబార కార్యాలయంలో వున్నప్పుడు శ్రీ జాదేతో చర్చించి, అతడిని తిరిగి రష్యా సంపడానికి రష్యా రాయబారి యత్నించాడుగాని జాదే సవేమిరా వినలేదు.

తాను బ్రిటన్ వెళ్ళకోరుతున్నట్టు జాదే ఆమదునాడే లిఖితపూర్వకంగా బ్రిటిష్ హైకమిషన్ కార్యాలయానికి వ్రాసి యిచ్చాడు. ఆయన కోర్కెకు తాము అంగీకరిస్తున్నామని కూడా బ్రిటిషు హైకమిషన్ కార్యాలయం ప్రకటించింది. చివరికి జాదే మొన్న లండన్ వెళ్ళిపోయాడు.

ఒక సోవియెట్ పౌరుడు ఇండియాకు వచ్చి చేయడం ఇది మొదటిసారి కాదు. కడచిన మార్చి-ఏప్రిల్ మాసాలలోనే స్టాలిన్ కుమార్తె స్వెట్లానా ఇండియాకు తప్పించుకు వచ్చి, అమెరికా వెళ్ళింది.

అలాగే 1962 డిసెంబర్‌లో కాకాలోవ్ అనే రష్యన్ నావికుడు ఇండియా తీరంలో తమ నౌక నుంచి తప్పించుకుని, అమెరికన్ నౌకలోకి వెళ్ళి అమెరికా ఆశ్రయాన్ని కోరాడు. ఇండియాలో చాలాకాలం నివసించిన అమెరికా గూఢచారి సంస్థ ప్రతినిధి జాన్ స్కిల్ రష్యాకు పారిపోయింది కూడా ఇక్కడినుంచే.

ఇంత చేస్తే, జాదే వయస్సు 28 సంవత్సరాలు.

—టి

ఆధునిక విజ్ఞానానికి ఇంగ్లీషు భాష ఆవశ్యకత

అఖిలభారత ఇంగ్లీషు టీచర్ల సమావేశం అభిప్రాయం

చండీఘడ్, జనవరి 1— నిన్న ఇక్కడ సమాప్తమైన అఖిల భారత ఇంగ్లీషు ఉపాధ్యాయుల 13 వ వార్షిక సమావేశంలో ప్రసంగ భాష అయిన ఇంగ్లీషును నేర్చుకోవలసిన అవశ్యకతను గురించి నొక్కి వక్కాణించడం జరిగింది. ఆధునాతన జ్ఞానం మనకు ఇంగ్లీషు వల్ల అందుబాటులోకి వస్తుందని ఈ సమావేశం భావించింది.

విద్యార్థి అర్థం చేసుకునే భాషలోనే బోధన జరగాలనే విషయాన్ని ఈ సమావేశం అంగీకరించింది. కాని విద్య అనే దాంట్లో బోధన ప్రధానమైన విషయంకాదని ఈ సమావేశం అభిప్రాయ పడింది.

యూనివర్సిటీ స్థాయివరకు విద్యార్థులు అర్థంచేసుకునే భాషలోనే బోధనజరగాలని, అయితే ఆధునిక జ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చే భాషలో తగినంత పాండిత్యాన్ని సంపాదించవలసిన అవశ్యకత విద్యార్థులకు ఉన్నదని అయన అన్నారు.

కేరళ తిరుగుబాటు ప్రజాస్వామ్య పక్షాలతో జరగనున్న మునిసిపల్ ఎన్నికలలో పోటీ చేయడానికి నిశ్చయించినట్టు అలెప్పీ వార్త, కేంద్రంగా వున్నట్టు రికార్డు అయింది.

శిరోమణిగురుద్వారా ప్రబంధక్ కమిటీ వ్యవహారాలు

దర్యాప్తు జరిపించడానికి పంజాబు ముఖ్యమంత్రి లక్ష్మణ్‌సింగ్ గిల్ నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 1— గత కొద్ది సంవత్సరాలుగా శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ వ్యవహారాలకు సంబంధించి ఉన్నత స్థాయి దర్యాప్తు జరపడానికి ఒక జడ్జిని పంజాబు ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మణ్‌సింగ్ గిల్ నిన్న ఇక్కడ చెప్పారు.

తనకు జరిగిన సన్మానానికి సమాధానం చెబుతూ తాను జరపాలనుకుంటున్న దర్యాప్తు శ్రీ గురుద్వారా ప్రబంధక్ కమిటీలో ఉన్నత పదవులలో ఉన్న వ్యక్తులు సాగిస్తున్న అక్రమవ్యవహారాలను, అనుమానాస్పద వ్యవహారాలను బట్టబయలు చేయగలదని శ్రీ లక్ష్మణ్‌సింగ్ గిల్ అన్నారు. శ్రీ గురుద్వారా ప్రబంధక్ కమిటీ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించబడుతున్నదని అయన అన్నారు.

గురుద్వారా యాజమాన్యం పవిత్రతను పునరుద్ధరించడానికి తాను తాయత్తాలా కృషి చేయగలనని, అక్రమ కార్యకలాపాలలో పాల్గొన్నవారిపట్ల వారు పెద్దవారైనా కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని శ్రీ గిల్ అన్నారు.

పవిత్రమైన అకాల్‌తఖ్ సింహాసనం)ను దక్షిణ దిశలో నెలకొల్పినవారికి కంగారుగా ఉపయోగపడడానికి అనుమతించబడని సంత్ ఫతేసింగ్‌కు శ్రీ గిల్ విజ్ఞప్తి చేశారు.

నిష్పక్షపాతంగా యాజమాన్యాన్ని నిర్వహించడానికి దింపనందుకు సంత్ ఫతేసింగ్‌ను పంజాబు ముఖ్యమంత్రి విమర్శించారు. రాష్ట్ర రాజకీయ జీవితంలో సంత్ ఉపయోగపడిన వ్యక్తిగతిఅయినా అన్నారు.

గురుద్వారా విధులను, వెదికలను రాజకీయ ప్రయోజనాలకు వినియోగించ వద్దని అయిన సంత్‌కు విజ్ఞప్తి చేశారు. అంతేగాక రాజస్థాన్‌లోని తన స్వగ్రామానికి గురిపెళ్ళ వలసిందిగా కూడా సంత్‌కు అయిన సలహా ఇచ్చారు.

కోయినా ప్రాంతంలో మరి మూడు ప్రకంపనలు

బొంబాయి, జనవరి 1— నేటి ఉదయం 7.40 గంటల వరకు గత 24 గంటలలో మూడు స్వల్పమైన భూప్రకంపనలు సంభవించినట్టు కొలాబా వీక్షణాలయం తెలిపింది. వీటికి కోయినా ప్రాంతమే కేంద్రంగా వున్నట్టు రికార్డు అయింది.

"ఆయుధాల విక్రయంపై బ్రిటన్ ఆంక్షలకు మేము తలవొగ్గబోము"

- దక్షిణాఫ్రికా ప్రధాని ఫార్స్టర్ బెదరింపు

జోహాన్స్‌బర్గ్, జనవరి 1— దక్షిణాఫ్రికాకు ఆయుధాల విక్రయంపై ఆంక్షలను కొనసాగించడానికి బ్రిటన్ చూపుతున్న కారణాలను నిన్న ప్రధాని జాన్ ఫార్‌స్టర్ తిరస్కరించారు.

నియోనీ స్టేషన్ వద్ద కేప్ నౌకాస్థావరాన్ని బ్రిటిష్ యుద్ధ నౌకల విస్తరణకు వినియోగించడానికి అవకాశమిస్తున్న ఒప్పందాన్ని తాను కొత్త సంవత్సరంలో ఖరారుచేసిన జరవగలనని ప్రధాని ఫార్‌స్టర్ హెచ్చరించారు.

జాతినుద్దేశించి నూతనవత్సర సందేశమిస్తూ శ్రీ ఫార్‌స్టర్ ఇంకా ఇలాఅన్నారు:

"బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ సహకారం ఏకపక్ష పూర్వకమైనదని విశ్వసిస్తుంటే అయన పొరపాటు పడుతున్నాడని చెప్పారి. సంధిబద్ధమైన బాధ్యతలను, నైతిక ధర్మాలను రెండవ స్థానం నుంచి ప్రతిపక్ష లేకుండా తమ అనుకూల్యాలకోసం విస్మరించడమో, రాజకీయ తక్షిణ ప్రయోజనాల కోసం కుదువపెట్టడమో జరగడం అనుచితం."

శ్రీ విల్సన్ క్రింద టి నెలలో దక్షిణాఫ్రికాకు ఆయుధాల విక్రయంపై ఆంక్షలను తాము కొనసాగించగలమని ప్రకటించిన తర్వాత దక్షిణాఫ్రికా నాయకుడు జవారంగా స్వయంస్వాతంత్ర్యమైన ప్రకటన చేయడం ఇదే ప్రథమం.

శ్రీ ఫార్‌స్టర్ తన సందేశంలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

"బ్రిటన్‌నుంచి లభించగల రక్షణ ప్రధానమైన అయుధాలపై మేము హక్కుగా అధారపడలేము.

"అంతేకాకుండా మా విధాన అంతర్యమేమిటో, మా అశయాలు, లక్ష్యాలు ఏమిటో తెలుసుకోవడం ఇతర దేశాల కంటె బ్రిటన్‌కు ఎక్కువ అవసరం.

"మాకు సరఫరా అవుతున్న అయుధాలపై ఆంక్షలు విధించడానికి బ్రిటన్ చూపిన కారణాలు ఏమాత్రం సరిలేవు. వాటిని మేము పూర్తిగా నిరాకరిస్తున్నాము".

శృంగేరి మఠాధిపతి శంకరాచార్య కోయినా భూకంప బాధితుల సహాయార్థం ఒక వెయ్యి రూపాయలను విరాళంగా మహారాష్ట్రప్రభుత్వానికి పంపినట్టు బెంగాలూర్త, కేంద్రంగా వున్నట్టు రికార్డు అయింది.

చలనచిత్రాల ద్వారా విజ్ఞానాస్త్ర బోధన

నిపుణుల సంఘం సిఫారసు పరిశీలన

కలకత్తా, జనవరి 1— తరగతి గదులలో ప్రదర్శించడానికి ఏర్పాటైన విద్యాశాస్త్ర సంబంధమైన ఫిల్మ్స్ నిర్మాణం, ఎంపికి విషయంలో నిపుణుల సంఘం చేసిన సిఫారసును కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం పరిశీలిస్తున్నదని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నే దిక్కడ తెలిపి జేశారు.

ప్రభుత్వ ఏర్పాటు బాలల చలనచిత్రాల బోర్డు, అనుబంధ అంతర్జాతీయ బాలల చలనచిత్ర సంస్థకు ప్రారంభోత్సవంచేస్తూ డాక్టర్ సేన్ పైవిధంగా చెప్పారు.

బోధనలో ప్రస్తుతమున్న లోటును పరిచేయడానికి, చలనచిత్రాల ద్వారా విజ్ఞాన శాస్త్ర విషయాలను బోధించే కార్యక్రమాన్ని అయిదేళ్ళలో ప్రవేశపెట్టడం ఆ సంఘం సూచించినట్టు అయిన తెలియజేశారు.

ఈ సిఫారసు ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో వున్నదని అయిన చెప్పారు.

శాస్త్రీయ విజ్ఞాన విద్యకు ప్రాముఖ్యం నానాటికి హెచ్చుతున్న దృష్ట్యా, సహకార ప్రాతిపదికపై అన్ని విద్యాసంస్థలలోను కొత్త బోధనాపద్ధతుల తెరలద్వారా విద్యాబోధన ప్రవేశపెట్టడం జరగాలనే ఆశాభావాన్ని డాక్టర్ సేన్ వెల్లడించారు.

బాలలు పరియుగుల్ల శక్తిని అలవరచుకొనడానికి, బాల, బాలికలు మేధాపరంగా తదితర శారీరక, మానసిక ఆరోగ్యాన్ని అలవరచుకొనడానికి, వారికి విద్యాబోధనకు ఉత్తేజబోధన సాధనంగాదలనచిత్రాలను ఉపయోగించాలని అయి

రాష్ట్రంలో పెక్కుచోట్ల రైళ్ల అడుకాయింపు

ఉభయగోదావరి, నెల్లూరు, చిత్తూరుజిల్లాలలో హిందీ వ్యతిరేక ప్రదర్శకుల చర్య

నూతనసంవత్సర కానుక

టెహరాన్, డిసెంబర్ 31— కొత్త సంవత్సరం రోజున మెహరాబాద్ విమానాశ్రయం లో ఇరాన్ టూ భాగంపై అడుగిడే తొలి ప్రయాణీకునికి ఇరాన్ జాతీయ యాత్రాభివృద్ధి సంస్థకు చెందిన ఒక యువతి నుంచి ముద్దు పొందే భాగ్యం లభిస్తుంది. అంతేకాకుండా పర్షియన్ గులాబీల దండకూడా లభిస్తుంది.

దీనితోపాటు ఆ ప్రయాణీకునికి ప్రవేశంలో అన్ని దేశాలను ఎట్టి ఖర్చు లేకుండా సందర్శించే అవకాశం కలుగుతుందని నే డిక్కడ అధికారులు ప్రకటించారు.

శ్రీ ఎస్. ఎం. జోషి

సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షునిగా తిరిగి ఎన్నిక

లోహియానగర్, గ్రామ్రదిసెంబరు 31. సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షునిగా శ్రీ ఎస్.ఎం. జోషి ఎం.పి. తిరిగి నేడు ఏకగ్రీవంగా ఎన్నికయినారు. వరుసగా అధ్యక్ష స్థానానికి ఆయన ఎన్నిక కావడం ఇది మూడవసారి.

అధ్యక్ష పదవికి శ్రీ జోషి పేరు తప్ప మరెవరి పేరు ప్రతిపాదింపబడలేదు.

ప్రధాన కార్యదర్శి పదవికి శ్రీయుతులు రామ్ సేవక్ యాదవ్, ఎం. పి. (ప్రస్తుత కార్యదర్శి, మహారాజాసింగ్ భారతి (మహారాష్ట్ర) కుమారి సరస్వతి అమ్మాళి (యు.పి) పోటీ చేస్తున్నారు. కార్యవర్గంలో 23 స్థానాలకు 165 మంది నామినేషన్లు దాఖలు చేశారు.

వారణాసికి బుధవారం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వచ్చినప్పుడు సంయుక్త సోషలిస్టు నాయకులు శ్రీ రాజ్ నారాయణ్, శ్రీమతి మృణాల్ గోరియా వ్యతిరేక ప్రదర్శనలను జరపుతారని గమ్ వార్త.

కుప్పంలో ప్రధాని గడ్డిబొమ్మ దహనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 31— హిందీ వ్యతిరేక ప్రదర్శకులు నేడు తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, చిత్తూరు జిల్లాలో పెక్కు రైళ్ళను గంటల కొలది నిలిపివేసి, హిందీ వ్యతిరేక నినాదాలను కంపార్టుమెంటులపై వ్రాసిన పిమ్మట రైళ్ళను ప్రయాణించడానికి అనుమతించారు.

సుమారు 300 మంది విద్యార్థులు హైదరాబాద్-పూరీ ఎక్స్‌ప్రెస్‌ను కొవ్వూరు వద్ద 40 నిమిషాలసేపు నిలిపివేశారు. మరి పెక్కు రైళ్ళను కూడా విద్యార్థులు కొవ్వూరువద్ద నిలిపివేశారు. మద్రాసు-కాకినాడ ఎక్స్‌ప్రెస్‌ను 60 నిమిషాలు, పూరి-హైదరాబాద్ పాసెంజర్‌ను 20 నిమిషాలు, కాకినాడ-మద్రాసు ఎక్స్‌ప్రెస్‌ను 50 నిమిషాల సేపు కొవ్వూరువద్ద విద్యార్థులు నిలిపివేయడం జరిగింది.

రైల్వే ఆస్తికి నష్టం కలిగించే పనులను ప్రదర్శకులు చేయలేదు.

కడపలోఇలో విద్యార్థులు, హిందీ పరీక్షలకు హాజరుకావడానికి నిరాకరించిన విద్యార్థుల కొరకు హాజరుకావడం లేదు. హిందీ పరీక్షలు నిన్న జరుగవలసివున్నది. నేడు విద్యార్థులు రైల్వే స్టేషనుకు వెళ్ళి సర్కార్ ఎక్స్‌ప్రెస్‌ను గంటకుపైగా ఆపివేశారు. చిత్తూరుజిల్లా కుప్పంలో నేడు విద్యార్థులు ప్రధాని గడ్డిబొమ్మను ఊరేగించి తరువాత దానిని తగులబెట్టారు.

నెల్లూరులో నమ్మె చేస్తున్న విద్యార్థులు రైల్వే స్టేషన్‌కువెళ్ళి అక్కడ రెండుగంటల సేపు వున్నారు. ఆ సమయంలో వచ్చిన రైళ్ళన్నింటిని వారు ఆపివేశారు.

తరువాత పోలీసులు వచ్చి శాంతియుతంగా విద్యార్థులను అక్కడినుంచి పంపివేశారు.

చిత్తూరుజిల్లాలోని నగరి, ఏకాంబరంలలో విద్యార్థులు తమ ఆందోళనను కొనసాగిస్తున్నారు.

తూర్పుగోదావరిజిల్లా అనపర్తిలో విద్యార్థులు రైల్వే స్టేషనుకు వెళ్ళి కాకినాడ-తాడేపల్లిగూడెం పాసెంజరును గంటకుపైగా ఆపివేశారు.

వారు తుని-రాజమండ్రి డీజిల్ కారును గంటసేపు నిలిపివేశారు. వాల్తేరు విజయవాడ ప్యాసెంజరును కూడా ప్రదర్శకులు 30 నిమిషాల సేపు కదలనివ్వలేదు.

కాకినాడలో విద్యార్థులు సర్కార్ ఎక్స్‌ప్రెస్‌ను ఆపివేశారు. ద్వారపురివద్ద కూడా ఈ రైలును నిలిపివేశారు.

ద్వారపురి వద్ద విద్యార్థులు రాళ్ళు రువ్వగా డీజెల్ కారు కిటికీ అద్దాలు తుత్తునియలయ్యాయి.

ద్రాక్షారామంలో విద్యార్థులు ఆందోళనను కొనసాగిస్తున్నారు.

కుప్పంలో విద్యార్థులు ఊరేగింపుగా పోస్టాఫీసుకు వెళ్ళి, హిందీ బోర్డులను పీకివేశారు.

భారతీయ వాక్, శ్రవణ సంస్థ

రు. 12 లక్షల 36 వేల విరాళం

మైసూర్, డిసెంబర్ 31 -మైసూర్‌లోని భారతీయ వాక్ శ్రవణ సంస్థకు పరిశోధనా కార్యక్రమాలకై అమెరికా వ్యక్తి పునరావాస సంస్థ రు. 1236 వేలను విరాళంగా ఇచ్చింది. ఈ సంస్థకు దేవిస్ ప్రభుత్వం నుంచి కూడా వస్తుసూచనలో సహాయం లభిస్తున్నది.

మైసూరు మంత్రుల శాఖల పునర్విభజన

బెంగుళూరు, డిసెంబర్ 31— అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైన మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప తమ అధీనంలో వున్న వ్యవసాయ, పరిశ్రమల శాఖలను తమ మంత్రివర్గ సహచరులిద్దరికి నేడు అప్పగించారు.

వ్యవసాయ శాఖను విద్యా మంత్రి శ్రీ శంకరగౌడ్‌కు, పరిశ్రమలు, వాణిజ్య మంత్రిత్వ శాఖలను ఆర్థిక మంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డెకు అప్పగించారు.

శ్రీ ఎమ్. వి. రామారావు యథావిధిగా హోం, కార్మిక శాఖలను నిర్వహిస్తారు.

మధ్యప్రదేశ్‌లోని మూడు జిల్లాలకు చెందిన మొత్తం నాలుగైదు లక్షల ఎకరాలలోని పైరులను తెగుళ్ళనుంచి కాపాడడానికి విమానం ద్వారా ముందు జల్లే కార్యక్రమం జనవరి మూడవ తేదీన అమలు కానున్నట్టు భోపాల్ వార్త.

తిమింగలంపై కుందేళ్ల దాడి

మాస్కో, డిసెంబర్ 31— ఆకలిగొన్న వేలాది కుందేళ్ళు, భయాన్ని వీడి సోవియట్ ప్రదేశంలో గుంపులుగా ప్రయాణం సాగిస్తున్నట్టు టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

కామచట్కా ద్వీప కల్పంలోని గ్రామంలో భా భా మని మొరిగే కుక్కల అరుపులను కూడా లెక్క చేయకుండా ఈ కుందేళ్ళ గుంపు నీటులలో స్వైర విహారం చేసినట్టు టాస్ పేర్కొన్నది.

తుదకు కుందేళ్ళ గుంపు ఒఖట్స్క్ సముద్రతీరం చేరుకొని, ఆలస్యాకిడక ఒడ్డుకు కొట్టుకొచ్చినవని తిమింగలంపై పెద్ద ఎత్తున దాడి చేసినవట.

తరువాత కుందేళ్ళన్నీ మరికితులైన సైనికులకువలె మొదట వచ్చిన మార్గంలోనే తిరిగి ప్రయాణం సాగించినవని టాస్ వివరించింది.

ఈ కుందేళ్ళు తీవ్రమైన ఆహారం కొరతకు లోనైనట్టు నిపుణులు భావిస్తున్నారు.

ఖరీఫ్ సీజన్‌లో ఆహారధాన్యాల సేకరణ

ఫుడ్ కార్పొరేషన్‌చే విస్తృతంగా ఏర్పాట్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 31— ఖరీఫ్ పంట కాలంలో ఆహారధాన్యాల సేకరణ జరపవలసివున్న 17 రాష్ట్రాలలోను 14 రాష్ట్రాలలో ఫుడ్ కార్పొరేషన్ విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. ఖరీఫ్ పంటకాలంలో 60 లక్షల టన్నుల ఆహారధాన్యాల సేకరణ జాతీయ లక్ష్యంకాగా, 45 లక్షల టన్నుల ఆహారధాన్యాలను సేకరించవచ్చునని ఫుడ్ కార్పొరేషన్ భావిస్తున్నది.

32 లక్షల టన్నుల మేరకు బియ్యం సేకరణ లక్ష్యంగా ఫుడ్ కార్పొరేషన్ నిర్ణయించింది. నాలుగు లక్షల 55 వేల టన్నుల తొవ్వలు, 65 వేల టన్నుల కాయధాన్యాలు, 85 వేల టన్నులు వేరుశనగనూనెలో సహా ఇతర వస్తువులను సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించారు.

విద్యా, పారిశ్రామిక సంస్థల సహకారం

కలకత్తా సభలో రాష్ట్రపతి ఉద్బోధ

జీవన ప్రమాణం పెంపుదలకు జరుగుతున్న కృషిలో ఇంజనీర్ల పాత్ర ప్రముఖమైనదని ఉద్ఘాటన

కలకత్తా, జనవరి 1— ఇంజనీర్లు తాము నేర్చుకున్న సిద్ధాంతాలను అమలులో పెట్టడానికి విద్యా సంస్థలు, పరిశ్రమల మధ్య సన్నిహిత సంబంధం ఉండడం అత్యావశ్యకమని రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ నే డిక్కడ ఉద్ఘాటించారు.

దక్షిణ కలకత్తాలోని ఇంజనీర్స్ ఇన్‌స్టిట్యూషన్ హెడ్ క్వార్టర్స్ కొత్త భవనాలకు ద్వారంధోత్సవం చేస్తూ రాష్ట్రపతి ప్రసంగిస్తూ అన్నారు.

విద్యను జీవితానికి అతి సన్నిహితంగా తీసుకురావడానికి ఇండస్ట్రియలైజేషన్ కృషి చేయగలదని డాక్టర్ హుస్సేన్ అన్నారు. కొత్తగా బయటకు వచ్చిన ఇంజనీరింగ్ విద్యార్థులలో అనేకమంది తమ సైద్ధాంతిక పరిజ్ఞానాన్ని ఏవిధంగా అమలులో పెట్టాలో కూడా తెలియని స్థితిలో ఉన్నారనే విషయం ఇంజనీరింగ్ ఉపాధ్యాయులకు తెలుసునని ఆయన అన్నారు. అంతేగాక వారికి నాయకత్వం వహించడంగానీ, ఇంజనీరింగ్‌లో తప్ప ఇతర విషయాలలో గానీ ఎంతమాత్రం అనుభవం లేదని ఆయన అన్నారు.

సద్ధాంతాన్ని జిజ్ఞాసంగా తెలుసుకోవడంతో పాటు సమాజ ఆర్థికావసరాలు దానిని అవరణలో పెట్టడం అత్యంత అవసరమని ఆయన అన్నారు. ఇంజనీరింగ్ సంస్థలలో బోధనతోపాటు, పరిశీలన కార్యక్రమం ఉండాలని ఆయన అన్నారు. అందుకు ప్రధానంగా విద్యా సంస్థలు, పరిశ్రమల మధ్య సన్నిహిత సహకారం ఉండాలని ఆయన అన్నారు.

ఇంజనీరింగ్ కాలేజీలకు, ఇతర ఉన్నత విద్యలకు సంబంధించిన విభాగాలతో కూడ సంబంధం ఉండాలని ఆయన అన్నారు.

మంచి యూనివర్సిటీలలో ఇంజనీరింగ్ సాంకేతిక సంస్థల మధ్య సన్నిహిత సంబంధంవుందాలని అందుకు కలకత్తా ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూషన్ కూడ కృషిచేయాలని ఆయన అన్నారు. కళాశాలల, చేతివృత్తుల సంస్థలలోనే పెరిగిన ఇంజనీర్లకు అధునాతన పద్ధతులతో శిక్షణ పొందిన ఇంజనీర్లకు తేడావున్నదని డాక్టర్ హుస్సేన్ అన్నారు. అదునాతన ఇంజనీరీ అలవాటు, శాస్త్రీయ జ్ఞానంమీద ఆధారపడి వుంటాయని ఆయన అన్నారు.

ఒక ఇంజనీరుకు కార్మిక సంబంధాలు అర్థంకావాలంటే ముందు అతనికి మానవ సంబంధాలు అర్థంకావాలని అందుకు అతనికి అత్యంత క్లిష్టమైన మానవ మనస్తత్వం ఎలా ఉంటుందో అర్థం కావలసి ఉంటుందని ఆయన అన్నారు. అందుచేత ఇంజనీరింగ్ కాలేజీలు శాస్త్రీయ, మానవత్వ శిక్షణ విభాగాలతో అనుబంధంగా ఉండవలసిన అవసరం ఏంటుందని ఆయన అన్నారు. పరిస్థితులు అనుకూలించక ఇటువంటి అనుబంధం సాధ్యం కాకపోతే ఇంజనీరింగ్ సంస్థలు తామే స్వయంగా అటువంటి విభాగాలను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.

ఇండియా లాంటి వర్ధమాన దేశాలలో ఇంజనీర్లకున్న ప్రాముఖ్యతను ఎవరూ కొట్టివేయలేని గొప్ప మన ప్రజల జీవన స్థాయిని పెంచడానికి మనకు తగిన పనులు పుష్కలంగా ఆయన అన్నారు. ఇందుకు మంచి దారిద్ర్యం మీద యుద్ధాన్ని ప్రకటించామని, దీనిని నిర్వహించడానికి ఎందరో ఇంజనీర్లు కావాలని, వారు తమ వృత్తి పరిజ్ఞానంతో ప్రత్యక్షశేణికి చెందిన వారేగాక ప్రజలకు సేవ చేయాలన్న భావన వారిలో ఉండాలని రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ అన్నారు.

మన ప్రజలు వెనుకబడి, దారిద్ర్యంతో బాధపడుతున్నప్పటికి తమ ప్రస్తుత పరిస్థితి పట్ల వారు అత్యంత అసంతృప్తులై ఉన్నారని ఈ అసంతృప్తిని నిర్మాణాత్మక మార్గాలలో పెడితేనే అవసరం ఎంతైనా వుందని ఆయన అన్నారు. ఇది మన ఇంజనీర్లకు, శాస్త్రవేత్తలకు ఒక సవాలు వంటిదని ఆయన అన్నారు. సామాజిక న్యాయానికి, ఆర్థిక స్వాతంత్ర్యానికి జరిగే ఈ పోరాటంలో ఇంజనీ ప్రథమ శ్రేణిలో వున్నారని డాక్టర్ హుస్సేన్ అన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని దేశ అభ్యుదయానికి పాటుపడవలసిందిగా ఆయన వారికి విజ్ఞప్తి చేశారు.

మంత్రిసమీపించిన అదృష్టం

హైదరాబాద్, డిసెంబర్ 31— యాత్రా వార్షికోత్సవం సందర్భంగా నే డిక్కడ జరిగిన లక్కీడ్రాలో రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ పి. వి. రాజు ఆయన సతీమణి గెలుపొందారు.

ఒక యాత్రా సంస్థ వారిరుపురిని ఒక కారులో ఉచితంగా నాగార్జునసాగర్ తీసుకువెడుతుంది. అయితే నాగార్జునసాగర్ ప్రాజెక్టును ఇప్పటికే కొన్ని వందలసార్లు సందర్శించడం జరిగిందని అందువల్ల అటువంటి అవకాశం తమకవసరం లేదని శ్రీ పి. వి. రాజు చిరునవ్వుతో తెలియజేశారు.

ఈ డ్రాలో ఎనిమిది మందికి బహుమతులు లభించాయి.

ఖూనీ కేసులో జీవిత ఖైదు

చిత్తూరు జిల్లా సెషన్స్‌జడ్జి తీర్పు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, జనవరి 1— వెలంపాడులో గత నెలలో జరిగిన ఖూనీ కేసులో చిత్తూరు జిల్లా సెషన్స్‌జడ్జి తీర్పు చెపుతూ, ఐ. పి. సి. 302 కింద మొదటి ముద్దాయి సందయతి ప్రసిడెంటు అయిన గంగులనాయుడుకు యావజ్జీవ కారాగారవాస శిక్ష, మూడవ ముద్దాయి దొరస్వామినాయుడుకు ఆరు నెలలు శిక్ష విధించారు.

రెండవ ముద్దాయి, నాలుగవ ముద్దాయి మొదలు 13వ ముద్దాయివరకు విడుదల య్యారు.

ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి, అడ్వకేటు శ్రీ పి. ధర్మారెడ్డి, సహాయంతో నిర్వహించారు. ముద్దాయిల తరపున అడ్వకేటు శ్రీ ఎం. ఎస్. ఎస్. రాఘవన్, మరికొంత మంది అడ్వకేట్లు హాజరయారు.

మద్రాసు లాయర్ శ్రీ కుమారమంగళం మొదటి ముద్దాయి తరపున అర్గ్యుమెంటు జరిపారు.

ఖూనీ అయిన యానాదయ్య వయసు 35 సంవత్సరాలు. చెప్పు తినిన అతని తండ్రి కోడలొంటన్నాడు.

కాళహస్తిలో దేవాలయ పాలకవర్గం నియామకం

కాళహస్తి, జనవరి 1— శ్రీ ప్రసన్న వరదరాజస్వామి ఆలయ నిర్వాహక కమిటి ఛైర్మన్‌గా, చిత్తూరు ఎండోమెంటు డిప్యూటీ కమిషనరు శ్రీ ఎస్. అప్పలదాస్యులు ఈ కిందివారిని నియమించినట్టు ఉత్తరువుల విచ్చారు. సర్వశ్రీ పి. నాగిరెడ్డి, చీదెళ్ళ ఈశ్వరయ్య రెడ్డి, కొట్టిరి కృష్ణమూర్తి, కనవస్వీరి అనంతనారాయణకృష్ణ అయ్యంగార్, వల్లమాల రాజగోపాలు, ఎం. కె. గోందరాజులెట్టి.

తిరుపతి మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికలు

స్వేచ్ఛంగా జరిపించడంలో ప్రభుత్వం విఫలమయిందని లోకసంఘాల ఆరోపణ

తిరుపతి, జనవరి 1— తిరుపతి పురపాలక సంఘానికి పేర్చాయత్నంగా క్రమమైన ఎన్నికలు నిర్వహించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విఫలమయిందని ఆంధ్రప్రదేశ్ సంయుక్తపార్టీ ఉపాధ్యక్షులు లోకసభ్యులు శ్రీ అగరాల ఈశ్వరరెడ్డి ఆరోపించారు. ప్రత్యర్థికారిని నియమించడం, పోవడం ప్రభుత్వానికి అవమానకరమని ఖండ అయిన పేర్కొన్నారు.

రాజమండ్రి, కొవ్వూరు, పాలకొల్లు, నరసాపురం మునిసిపాలిటీల ఎన్నికలు 68వ సంవత్సరం మార్చిలో నిర్వహిస్తారని కొత్త పురపాలక మండలుల వచ్చే సంవత్సరం నవంబరులో ఏర్పడతాయని మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికల అధికారి సభ్యులు శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి పేర్కొన్నారు.

పెద్దేంబరు 14 వ తేదీ నాటికి 64 మునిసిపాలిటీల ఎన్నికలను నిర్వహించగా, తిరుపతి మునిసిపాలిటీ ఎన్నికలు ఎందుకు ప్రభుత్వం జరపలేదని ఆయన ప్రశ్నించారు.

ఇండియా కార్పొరేషన్‌చే సిమెంట్ పంపిణీ నేటి నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబరు 31— సిమెంటును ఇప్పుడు ఇండియా సిమెంటు కార్పొరేషన్ పంపిణీ చేస్తుంది.

సిమెంట్ కేటాయింపు సిమెంట్ ఫ్యాక్టరీలనుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు నేరుగా సిమెంట్ రవాణా బాధ్యతను రేపటినుంచి ఇండియా సిమెంట్ కార్పొరేషన్ స్వీకరిస్తుంది.

ఇంతవరకు ఈ బాధ్యతలను సిమెంట్ కేటాయింపు సమన్వయ సంస్థ (కాకో) నిర్వహిస్తున్నది. సిమెంట్ పంపిణీ సక్రమంగా జరిగేటట్టు చూసే నిమిత్తం సిమెంట్ కేటాయింపు బాధ్యతలను దాని నుంచి ఇదివేశిస్తున్నారు.

జనవరి ఒకటవ తేదీనుంచి అన్ని ప్రభుత్వ శాఖలు, ఇతర అధికారులు, సిమెంటుకు అర్హులయినవారు తమ విడిత్తంపేరుగా కంట్రోలర్ ఆఫ్ సిమెంట్స్, సిమెంటుకార్పొరేషన్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ-1, చిరునామాకు తమ సమ్మతి అర్థర్లను పంపాలని నే దొక ప్రభుత్వ ప్రకటనలో ఆదేశించారు. స్టాకిస్టులు తమ ఇండెంట్లను లోగడవలెనే రిజిస్టర్ తో అర్థినిటింగ్ ఆఫీసర్లకు పంపాలి.

1967 డిసెంబర్ 31 వ తేదీవరకు కేటాయించిన మేరకు సిమెంట్‌ను 1968 మొదటి మూడు నెలల కాలంలో విడుదల చేయడానికి సిమెంట్ కేటాయింపు సమన్వయ సంస్థకు అధికార మివ్వడం జరిగింది.

వినియోగదారులకు సిమెంట్ సప్లయిలు సరిగా లేకపోవడం వంటి అనౌకర్యాన్ని తొలగించే నిమిత్తం జనవరి ఒకటవ తేదీ నుంచి ప్రారంభమయ్యే మొదట మూడు నెలల కాలానికి సిమెంట్ పంపిణీ ప్రస్తుత విధానంపై జరగడానికి ప్రభుత్వం అనుమతించింది. దేశమంతటా సిమెంట్ పంపిణీ పరిస్థితి గురించి సిమెంట్ కార్పొరేషన్ సమీక్షించి, ఏప్రిల్ ఒకటవ తేదీతో ప్రారంభమయ్యే తరువాత కాలానికి అవసరమైన మార్పులను సూచిస్తుంది.

సిమెంట్ కేటాయింపు సమన్వయ సంస్థ క్రింద బొంబాయిలో పనిచేస్తున్న కేంద్ర కార్యాలయం పద్ధతులను, ఢిల్లీలో సిమెంట్ కార్పొరేషన్ కార్యాలయం ఇప్పుడు స్వీకరిస్తున్నది. సిమెంటు కేటాయింపు సమన్వయ సంస్థ ప్రాంతీయ సమన్వయాధికారుల బాధ్యతలను కూడా సిమెంట్ కార్పొరేషన్ నిర్వర్తిస్తుంది.

దక్షిణ ఆహార మండలంలో మార్పులు చేసే సమస్య

ప్రస్తుతానికి లేదని జగ్‌జీవన్‌రామ్ వివరణ

కొచ్చిన్, జనవరి 1— దేశంలో సమృద్ధిగా ఆహార ధాన్యాల నిల్వలను సేకరించేంతవరకు కేరళ, మద్రాసు, మైసూరు, ఆంధ్రప్రదేశ్‌లతో ఏర్పాటైన దక్షిణ ఆహారమండలాన్ని మార్పుచేసే సమస్య ఉత్పన్నం కాబోదని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నే డిక్కడ వెల్లడించారు.

వచ్చే అక్టోబర్ నెలకల్లా 30 లక్షల టన్నుల బియ్యం సప్లయికి మద్రాసు అంగీకరించినట్టు శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

ఉన్నులమేరకు ఆహార ధాన్యాలను నిల్వ చేయడం సాధ్యంకాగలదన్న ఆశాభావాన్ని శ్రీ జగ్‌జీవన్‌రామ్ వ్యక్తంచేశారు. అక్టోబర్‌లో ప్రస్తుత ఆహారమండలాల నిబంధనల సమస్యను గురించి ముఖ్యమంత్రుల సమావేశంలో సమీక్షించడం జరగగలదని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రుల నుంచి ముందుగా అనుమతి పొందకుండా ఈ విషయాన్ని సూత్రప్రాయంగా ఏటి నిర్ణయం గైకొనబోమని శ్రీ జగ్‌జీవన్‌రామ్ తెలిపారు.

తిరువేంద్రంనుంచి ఢిల్లీ తిరిగి వెడుతూ, విమానాశ్రయంలో విలేకరులతో ఈ విషయాన్ని కేంద్ర మంత్రి తెలియజేశారు.

కేంద్ర రేడియో, సమాచార మంత్రి శ్రీ కె. కె. షా కూడా శ్రీ జగ్‌జీవన్‌రామ్ వెంట వున్నారు.

ఆహార ధాన్యాల సప్లయి విషయంలో కాంగ్రెసు రాష్ట్రాలకు కాంగ్రెసేతర రాష్ట్రాలకు ముఖ్య వివక్షత చూపడం జరుగుతున్నదన్న ఆరోపణను శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఖండించారు. ఇతర రాష్ట్రాల మాదిరిగానే కేరళ ఆహార అవసరాలను కేంద్రం పరిగణనకు తీసుకుంటున్నట్టు ఆయన స్పష్టం చేశారు.

ప్రస్తుత సంవత్సరంలో కేరళకు లక్ష టన్నుల మేరకు ఆహార ధాన్యాలు సప్లయి అవుతాయని ఆయన అన్నారు.

మాజీ పోలీస్ ఇన్‌స్పెక్టరికు మరణ శిక్ష

బెంగుళూరు, డిసెంబర్ 31— మాజీ ప్రాసిక్యూటింగ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పి. కృష్ణప్పను బెంగుళూరు సెషన్సు అడిషనల్ సెషన్సు జడ్జి శ్రీ జి. ఎస్. నరహరి, భారత శిక్షాస్మృతి 302, 201 విభాగాల క్రింద దోషిగా నిర్ణయించి మరణశిక్ష విధించారు.

ఇందిరుడు హత్యచేసి, ఆ హత్యకు సంబంధించిన సాక్ష్యాధారాలను కనబడకుండా చేయడానికి ప్రయత్నించినట్టు న్యాయమూర్తి అభిప్రాయ పడ్డారు.

ప్రెస్ కౌన్సిల్ వ్యవహారాల పరిశీలన

త్వరలోనే పార్లమెంటరీ కమిటి ఏర్పాటు

కొచ్చిన్, డిసెంబరు 31. ప్రెస్‌కౌన్సిల్ పనిచేసే తీరుతెన్నుల పరిశీలనకై ప్రభుత్వం పార్లమెంటరీ కమిటీని నియమించనున్నట్టు నేడు కొచ్చిన్ పర్యటనలో కేంద్ర సమాచారశాఖ బ్రాడ్‌కాస్టింగ్ శాఖల మంత్రి శ్రీ కె. కె. షా తెలిపారు.

ఈ కమిటీ పత్రికల పేర్లను రానున్న పదిహేను రోజులలోగా ప్రభుత్వం ప్రకటిస్తుంది.

ప్రెస్ కౌన్సిల్‌ను నిర్వర్తించిన తీరు, వర్కింగ్ జర్నలిస్టులకు తామే ఏకైక ప్రాతినిధ్య సంస్థ అని భారతదేశ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ చేస్తున్న వాదనను ఈ కమిటి పరిశీలించగలదని శ్రీ షా తెలిపారు.

జాడెలండన్ ప్రయాణం

న్యూఢిల్లీ, డిసెంబర్ 31— సోవియట్ యువకుడు అతిత్ ఉలూగ్ ఢాకా నేటి రాత్రి ఇక్కడినుంచి బి. ఓ. ఎ. సి. విమానంలో బయలుదేరి లండన్ వెళ్ళారు.

వియత్నాంలో అరసి యుద్ధాగ్ని జ్వాలలు

విరామం అమలులోకి వచ్చిన కొద్దిసేపటికే తిరిగి భీషణ సమరం

100 మంది గెరిల్లాలు, 39 మంది ప్రభుత్వ సైనికుల మృతి

సైగాన్, జనవరి 1— నూతన సంవత్సరం సందర్భంలో ఉభయ పక్షాలు యుద్ధ విరమణకు విజ్ఞప్తులు చేసినప్పటికీ గడువు పూర్తి కాక ముందే మొత్తం దక్షిణ వియత్నాంలో పోరాటం తిరిగి చెలరేగింది. నేటి మధ్యాహ్నానికి తాము దాదాపు నూరు మంది గెరిలాలను వధించినటు, తమ వైపున 39 మంది సైనికులు మరణించినటు ప్రభుత్వ సైనిక వర్గాలు ప్రకటించాయి.

నూతన సంవత్సరారంభమైన తర్వాత పదివిమిషాలలో ఢీకానమం ప్రారంభమైంది. మెకాంగ్ డెల్టాప్రదేశమైన కైబి పట్టణానికి సమీపాన సైగాన్‌కు నైఋతిదిశగా 65 మైళ్ళలో ప్రభుత్వ పెట్రోలు దళాలు పారంపై వియత్కాంగ్ గెరిలా దళాలు విధ్వంసక కార్యక్రమంలో అగ్నివర్షం కురిపించాయి.

వియత్కాంగ్ దళాలు శత్రు స్థావరాన్ని తీవ్రమైన దాడికి గురిచేసిన తర్వాత దాన్ని వశపరచుకోవడానికి ప్రయత్నించాయి. కాపు మైరైన్ దళాలు వాటిని ప్రతిఘటించాయి. ఈ పోరాటంలో 39 మంది గెరిల్లాలు మరణించారు.

మైరైన్ సైనికులలో 19 మంది మరణించగా, 47 మంది గాయపడినట్టు ప్రభుత్వ సైనిక ప్రతినిధి చెప్పారు.

పన్నెండ్రాత్రి స్థానిక కాలమానం ప్రకారం అడుగిందులకు యుద్ధవిరమణ అమలులోకి వచ్చింది. మొత్తం 36 గంటల పాటు కాల్పుల విరమణను పాటించడానికి సైగాన్ ప్రభుత్వం నిర్ణయించుకున్నది కాని అది పూర్తి కాక ముందే వియత్కాంగ్ దళాలు అగ్ని వర్షం కురిపించడంతో ముప్పయి తొమ్మిది సంఘర్షణలు జరిగాయి. దక్షిణ వియత్నాం సైనికులలో 39 మంది మరణించినట్టు, 99 మంది గాయపడినట్టు అధికార ప్రతినిధి చెప్పారు.

అమెరికా దళాలపై 21 నాళ్లు దాడులు జరగగా, ఎన్నెందు మంది అమెరికన్ సైనికులు గాయపడ్డారు. కాని అమెరికన్ సైనికులలో ఒక్కరు కూడా మరణించలేదు.

హోచిమిన్ సందేశం

హాంకాంగ్, జనవరి 1— అమెరికాపై జరుగుతున్న యుద్ధంలో తమ దేశం పెక్కు అభిప్రాయాలను తప్పక సాధించగలదని ఉత్తర వియత్నాం ప్రెసిడెంటు హోచిమిన్ ప్రకటించారు.

తనదేశ ప్రజలకు అమెరికా సమేతంగా ప్రపంచంలో వి తన మిత్రులకు నూతన సంవత్సర వందేశిమిస్తూ అమెరికా దుర్మార్గపూరిత దాడులు ముమ్మరించడం మరింత విషమ స్థితిని ఎదుర్కొనవలసి రాగలదని ప్రెసిడెంటు హోచిమిన్ హెచ్చరించారు.

తమిళనాడులో ఆహార ధాన్యాల సేకరణ

ఫుడ్ కార్పొరేషన్ చే విస్తృతంగా ఏర్పాట్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 31— ఖరీఫ్ పంట కాలంలో ఆహారధాన్యాల సేకరణ జరపవలసివున్న 17 రాష్ట్రాలలోను 14 రాష్ట్రాలలో ఫుడ్ కార్పొరేషన్ విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. ఖరీఫ్ పంటకాలంలో 60 లక్షల టన్నుల ఆహారధాన్యాల సేకరణ జాతీయ లక్ష్యంకాగా, 45 లక్షల టన్నుల ఆహారధాన్యాలను సేకరించవచ్చునని ఫుడ్ కార్పొరేషన్ భావిస్తున్నది.

32 లక్షల టన్నుల మేరకు బియ్యం సేకరణ లక్ష్యంగా ఫుడ్ కార్పొరేషన్ నిర్ణయించింది. నాలుగు లక్షల 55 వేల టన్నుల తొవ్వలు, 65 వేల టన్నుల కాయధాన్యాలు, 85 వేల టన్నులు వేరుశనగనూనెలో సహా ఇతర వస్తువులను సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించారు.

మరొక గుండె మార్పిడి శస్త్రచికిత్సకు కేప్‌టౌన్‌లో పెద్ద ఎత్తున సన్నాహాలు

కేప్‌టౌన్, జనవరి 1— కేప్‌టౌన్‌లోని గ్రూటేషర్ ఆసుపత్రిలో మరొక గుండె మార్పిడి శస్త్ర చికిత్స జరపడం కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నవి.

వాస్‌కాన్‌స్కీ మరణించిన తరువాత, కేప్‌టౌన్ వైద్యులు సంకల్పించిన రెండవ గుండె మార్పిడి శస్త్ర చికిత్స ఇది.

రెండవ గుండె మార్పిడి శస్త్ర చికిత్సను ఫిలిప్ బ్లైబర్గ్ అనే దంత వైద్యునికి చేయాలని సంకల్పించారు. ఈ రోగి వయస్సు 58 సంవత్సరాలు. ఈ దంత వైద్యుడు తీవ్రమైన గుండె జబ్బుతో ప్రస్తుతం గ్రూటేషర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఫిలిప్ బ్లైబర్గుకు గుండె మార్పిడి శస్త్ర చికిత్స త్వరలోనే జరగగలదని తెలుస్తున్నది. వాస్‌కాన్‌స్కీకి అమర్చిన విధంగానే, ఫిలిప్ బ్లైబ

రేడియోలో వాణిజ్య ప్రకటనల ప్రసారం

వచ్చే మూడు నెలలలో దేశమంతటికి విస్తరించనున్నట్టు శ్రీ షా వెల్లడి

కొచ్చిన్, జనవరి 1—

ఆలిండియా రేడియో ద్వారా వాణిజ్య ప్రకటనలను ప్రసారం చేయడాన్ని రానున్న మూడు నెలల కాలంలో దేశమంతటా విస్తరించడం జరిగగలదని కేంద్ర రేడియో, సమాచార మంత్రి శ్రీ కె. కె. షా నిన్న ఇక్కడ పత్రికాగోష్ఠిలో వెల్లడించారు.

ప్రస్తుతం బొంబాయి, నాగపూర్, పూనా రేడియో నేషన్లనుంచి మాత్రమే వాణిజ్య ప్రకటనలను ప్రసారం చేస్తున్నారు.

వార్తా పత్రికలకు ప్రకటనలవల్ల వచ్చే మొత్తం ఆదాయంలో నాలుగున్నర శాతం మాత్రమే రేడియో వాణిజ్య ప్రకటనల క్రింద పోతున్నదని, అందువల్ల పత్రికల వాడు తమకు రావాలి తగ్గుతున్నదని అనేదన చెందనవసరం లేదని శ్రీ షా అన్నారు.

వార్తా పత్రికలకు కూడా ప్రభుత్వం విస్తారంగా ప్రకటనలను ఇస్తున్నదని రేడియో ప్రకటనలు చాలా సంక్షిప్తంగా వుంటాయనీ, వాటిని తిరిగి పత్రికల ద్వారా ప్రకటించవలసి వుంటుందనీ. అందువల్ల పత్రికలకు ప్రకటనల వల్ల వచ్చే ఆదాయం పెరుగుతుందే కాని, తగ్గబోదని శ్రీ షా హామీ ఇచ్చారు.

తిరువేంద్రం రేడియో స్టేషన్ నుంచి ప్రసారం చేయబడే కార్యక్రమాలు మరింత స్పష్టంగా ఎక్కువ దూరం వినిపించడానికి వీలుగా శక్తివంతమైన ట్రాన్స్‌మిటర్‌ను అర్జెంట్‌గా నెలకొల్పడానికి కేంద్రం నిర్ణయించినదనీ, సంవత్సర కాలంలో ఈ కార్యక్రమం పూర్తికాగలదనీ శ్రీ షా తెలిపారు.

పశ్చిమ బెంగాల్ రాజ్‌భవన్ ముందు ఒక వ్యక్తి అరెస్టు

మతిభ్రమించిన దర్జీ పనివాడని పోలీసుల అభివర్ణన

కలకత్తా, జనవరి 1— రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ నుంచి తనకు న్యాయం చేకూరాలని ఇక్కడి రాజభవన్ దక్షిణ ద్వారం ముందు ప్రదర్శన చేస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. తరువాత ఆ వ్యక్తి పిచ్చివాడని పోలీసులు అభివర్ణించారు.

ఈ వ్యక్తి (ఉద్యోగి అయిన ఒక దర్జీ పనివాడు) పోలీసులు చెప్పారు. ఎర్రమందంగాలతో జరిగినదానికి రాష్ట్రపతి నుంచి తాను న్యాయం కొరుకుతున్నానని వ్రాయబడిన ఒక అట్ట ముక్కను అతను పట్టుకున్నాడు.

స్వతంత్రవార్త ఎం. పి. శ్రీ చరణ్‌జిత్‌రాయి మృతి

బొంబాయి, జనవరి 1— బొంబాయి పారిశ్రామికవేత్త, స్వతంత్రపార్టీ పార్లమెంటు సభ్యుడు శ్రీ చరణ్‌జిత్‌రాయి నేటి ఉదయం 11.15 గంటలకు ఇక్కడ తన గృహంలో మూర్ఛపింద సంబంధమైన వ్యాధివల్ల మరణించాడు. అయన వయస్సు 50 సంవత్సరాలు.

శ్రీ రాయికు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు.

శ్రీ కె. రఘురామయ్య

న్యూఢిల్లీ, జనవరి 1— కేంద్రప్రభుత్వం పెట్రోలియం, రసాయనాలశాఖ సహాయ మంత్రి శ్రీ కె. రఘురామయ్య ఢిల్లీ నుంచి విమానంలో జనవరి 10వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ వెడతారు.

ఆయన భారత జాతీయకాంగ్రెస్ మహాసభలో పాల్గొనే నిమిత్తం జనవరి 12 వ తేదీ వరకు హైదరాబాద్‌లో వుంటారు.

1967 సంవత్సరంలో ఇండియా వైమానిక దళం అభివృద్ధి

న్యూఢిల్లీ, జనవరి 1— ఇండియా వైమానిక దళం 1967 సంవత్సరంలో తన రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించుకున్నది. రెండు సంఘటనలను మినహాయిస్తే దాదాపు 1967 ప్రశాంతమైన సంవత్సరం అని చెప్పవలసివుంటుంది.

ఫిబ్రవరిలో పరోజ్‌పూర్ సెక్టర్‌లో భారత గగనపరిధిని అతిక్రమించిన పాకిస్తాన్ విమానాన్ని మన వైమానిక దళానికి చెందిన విమానాలు అల్చివేశాయి.

సెప్టెంబరులో సాంబాలాలను, అక్టోబరులో పోలాలను ఎట్టి కష్టంపు లేకుండా చైనీయులు మన నైనిలఖేమ్ పాస్‌లు నాగంచిన పరిధిగా గాయపడినవారిని హెలికాప్టర్లలో తరలించడం జరిగింది.

తన బలాన్ని 45 స్క్వాడ్రన్‌లకు పెంచాలని లక్ష్యం గత సంవత్సరం నిర్విఘ్నంగా నిర్వర్తం జరిగింది. దీంతో పాటు అదనపు వైమానికదళాలను సామగ్రి సేకరణ, ఎక్కువ స్థావరాలు ఏర్పాటుచేయడం జరిగింది.

వైమానిక దళాభివృద్ధికి సంబంధించి ఈ సంవత్సరం ప్రధానంగా పేర్కొనదగిన విషయం దేశంలో నిర్మించబడిన అరికాలతో స్వయంసిద్ధం చేయబడిన స్క్వాడ్రన్‌ను ప్రవేశపెట్టడం ఒకటి. దీనిని మారుత హెచ్. ఎస్.-748ఎం. కె. విమాన దళం అని పిలుస్తారు. ఇండియా వైమానిక దళం భూమిమీద లక్ష్యంను కొట్టగల నాన్‌స్టాప్ దీంతో పెరిగింది, ఆర్డినెన్స్ ఇంజనీరింగ్ కొత్త సమూహాన్ను తయారుచేయడానికి కూడా గత సంవత్సరం జరిగింది కృషి జరిగింది ఇది పూర్తిగా తయారైతే మన సమూహాలకు అత్యంత శక్తివంతమైన ఇంజన్లు సమకూర్చబడతాయి

మిగోహెల్పిలో తిరుగుబాటు దళాల పరిధిగా గాయపడినవారిని తరలించడానికి హెలికాప్టర్లు ఉపయోగించబడ్డాయి. వరద బాధిత ప్రాంతాలలో చిక్కుకొన్న వారికి ఆహారాన్ని అందించేపని కార్యక్రమాలకు కూడా హెలికాప్టర్లు వినియోగించబడ్డాయి.

సంవత్సరం ప్రారంభంలో మిజోహిల్స్‌లో జరిగిన ఎన్నికలకు సంబంధించి ఎన్నికల బాలెట్ పెట్టెలను చేరవేయడం కూడా హెలికాప్టర్లు ఉపయోగించబడాయి

మిశ్రమ ప్రభుత్వాలలో పి. ఎస్. పి. చేరికపట్లు ప్రతిపక్షాల విమర్శ

-మహాసభలో రాజకీయ తీర్మానంపై చర్చ

పరేడీనగర్, (కాన్పూర్) జనవరి 1 —

ప్రజాసోషలిస్టు పార్టీ తొమ్మిదవ జాతీయ మహాసభలో నిన్న ఉదయం దేశంలోని రాజకీయ పరిస్థితిపై తెచ్చిన పార్టీ మూలాయిదా తీర్మానం తీవ్రమైన విమర్శకు గురిఅయింది.

మిశ్రమ ప్రభుత్వాలలో చేరాలని పార్టీ నిర్ణయాన్ని పెక్కుమంది ప్రతినిధులు విమర్శించారు. మిశ్రమ ప్రభుత్వాల నుంచి పి. ఎస్. పి. పైకి వెళ్లాలని వారు విజ్ఞప్తి చేశారు.

సోషలిస్టు శక్తులు సమైక్యం కావాలని తీర్మానంలో పొందుపరిచిన పి. వి. యాన్ని కూడా కొందరు ప్రతినిధులు విమర్శించారు.

ఏ నార్తీలను పోటీకి పెట్టకోనూడదని ఎన్నికల సమయంలో పి. ఎస్. పి. నిర్ణయించిన కారణంగా, ఏ వార్డితోను పరిసరం (స్వతంత్ర) వుండకూడదని శ్రీ త్రిపాఠిసింగ్ (పంజాబ్), శ్రీ మన్నా ప్రసాద్ (ఎం. పి.) అన్నారు.

ఎస్. ఎస్. పి. తో లీనల ప్రస్తావన వుండరాదని. దేశంలో ఏ పరిస్థితి ఏర్పడినా, ఏ విధంగాను సమైక్యం అసాధ్యమని ఒకవారి నిర్ణయం జరిగిందని శ్రీ త్రిపాఠి పేర్కొన్నారు.

పి. ఎస్. పి. జనసంఘంతో పొత్తుపెట్టుకోనూడదని తీర్మానంలో నిర్దిష్టంగా పేర్కొనాలని అయన అన్నారు.

డాక్టర్ మహేశ్వరి (యు. పి) ప్రసంగిస్తూ, సమైక్యత విషయాన్ని గురించి మాట్లాడడానికి ముందు, దానికి అవసరమైన ప్రాథమిక కృషి జరగాలని త్యాగవడి ఎట్టిపర్యాగ్ గైకొనకూడదని విజ్ఞప్తి చేశారు.

మిశ్రమ ప్రభుత్వాలలో చేరాలనే నిర్ణయాన్ని విమర్శిస్తూ, శ్రీ మోహన్ కొఠారి (మహారాష్ట్ర) శ్రీ మునిశ్వర (ఎస్.పి.) నిన్న

త్రిభాషా పథకానికి శ్రీ అన్నాదురై వైముఖ్యం

కేంద్రం దానిని అమలు జరపచూస్తే తమ పార్టీ ప్రతిఘటించగలదని వివరణ

అవసరమైతే తాము మంత్రి పదవులకు రాజీనామాలు కూడా సమర్పించగలరట

తిరుచిరాపల్లి, జనవరి 1 —

రాష్ట్ర స్థాయిలో తమిళాన్ని, కేంద్రంతోను, ఇతర రాష్ట్రాలతోను ఉత్తర ప్రత్యుత్తరాల సందర్భంలో ఇంగ్లీషును ఉపయోగించాలనే ప్రభుత్వ విధానాన్ని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై నిన్న పునరుద్ఘాటించారు.

ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన ముఖ్యమంత్రి త్రిభాషా పథకానికి తాను ఎప్పుడూ సమ్మతించలేదని అన్నారు.

కేంద్రం దానిని బలవంతంగా ప్రవేశపెట్టవలిస్తే, తమప్పాటు తనశక్తి యుక్తులను అదే రీతిలో వినియోగించి, ప్రతిఘటించగలదని అయన వివరించారు.

అవసరమైతే, తాను, మంత్రివర్గంలోని తన సహచరులు మంత్రి పదవులకు రాజీనామా ఇవ్వడానికికూడా సిద్ధమైనట్లు అయన తెలియజేశారు.

ఇక్కడ జరుగనున్న ద్వితీయ అంతర్జాతీయ తమిళ మహాసభ సందర్భంలో తమిళనాడుకు చెందిన పండితులు, మహానాయకుల విగ్రహాలను నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయం చేయడంపై వస్తున్న విమర్శలను ప్రస్తావించి, శ్రీ అన్నాదురై వాటిని ప్రభుత్వ నిధులతోగాక, ప్రయివేటు విరాళాల ద్వారా నెలకొల్పనున్నట్లు వివరించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ఆరోపణలపై వివరణ

అధికారంలోగల పార్టీ సభ్యులు రాష్ట్ర సభ్యుల పరిపాలనా వ్యవహారాలలో జోక్యం చేసుకొంటున్నారని తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం చేసిన ఆరోపణలపై మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పక్షపాతం చేయబడినదని తన దృష్టికి రానప్పుడు తాను వాటిని పరిశీలించగలనని తెలియజేశారు.

విద్యార్థి నాయకులతో సంప్రతింపులు

అయితే రేపటి రాష్ట్రంలోని విద్యార్థి నాయకులను తమరుకొని, వారి సమస్యపై తాను వారితో సంప్రతింపులు జరుపుతున్నట్టు శ్రీ అన్నాదురై నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో తెలియజేశారు.

కడచిన సంవత్సరం మొత్తం దేశంలో 41,780 మందికి మశూచి సోకగా, ఎన్నిండు వెలమంది మరణించినట్టు వార్షిక నివేదికలో వెల్లడైంది.

మానవ హక్కులపట్ల అవగాహన పెంపొందడానికి కృషి

ప్రపంచదేశాలకు రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 1— మానవహక్కుల పట్ల ఎక్కువ అవగాహన పెంపొందడానికి, మానవ హక్కులు ప్రకటనను వాటి నుంచి పరిపాలనదిగిన ప్రాంతాలకు విస్తరించడానికి 1968 లో కృషిచేయవలసిందిగా సమితి సభ్యదేశాలకు రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ విజ్ఞప్తి చేశారు.

సమితి జనరల్ అసెంబ్లీ నిర్ణయంమేరకు ఈ సంవత్సరం అంతర్జాతీయ మానవ హక్కుల సంవత్సరంగా పరిగణించబడుతుంది.

ప్రాథమిక స్వాతంత్ర్యాలు, మానవహక్కులు వివరాలరించబడిన తరువాత వివిధ దేశాల మధ్య, భిన్న జాతులమధ్య సౌహార్దత కొంతవరకు నెలకొనినదని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు.

గత రెండు దశాబ్దాలలో మానవ హక్కుల పట్ల గొప్ప వాగ్దానాలు పెంపొందించడానికి ప్రపంచ దేశాలు కొంత పనియాన్ని సాధించాయని. అయితే అది చాలదని ఇంకా సాధించవలసింది చాలా వున్నదని అయన అన్నారు.

ఒకప్రక్క ప్రపంచంలో సాధించబడిన శాస్త్ర సాంకేతిక అభివృద్ధి మానవ క్షేమానికి ఎక్కువ అవకాశాలను సృష్టించిందని అయిన అన్నారు. మరొక వైపు మానవ స్వాతంత్ర్యాలకు పంచితులు చేయబడ. రాజకీయ స్వాతంత్ర్యాలకు నోచుకోక పలనతత్వపు శృంఖలాలలో మగ్గుతున్న ప్రజలు ఇంకా వున్నారు డాక్టర్ జాకిర్ హుసేన్ అన్నారు. దక్షిణ ఆఫ్రికాలో అనుసరించబడుతున్న జాతి వివక్షత పిడానం మానవ హృదయాన్ని ఆక్రోశం జెట్టున్నదని అయిన అన్నారు.

మానవ హక్కుల ప్రకటన మానవుల అందరు సమానులే అన్న మన సామూహిక విశ్వాసాన్ని పునరుద్ఘాటించడమే గాక దాని సాధనకు అందరు ప్రజలు, అన్ని జాతులు సమాన స్థాయిని చేరుకోడానికి మనం చేస్తున్న ప్రతిజ్ఞను విదర్శనమని డాక్టర్ హుసేన్ అన్నారు. ఈ అదర్శాలు భారత రాజ్యాంగంలో పొందుపరచ బడినాయని రాష్ట్రపతి అన్నారు.

అయిల్ పరిశ్రమలో ప్రేలుడు: 17 మంది దుర్మరణం

మోనాసీ (బ్రెజిల్), జనవరి 1— నిన్న ఇక్కడి పెట్రోలియం అయిల్ పరిశ్రమలో పెద్ద ప్రేలుడు సంభవించింది. 17 మంది మరణించినట్టు ధ్రువపడినవి వార్తలు తెల్పుతున్నాయి.

పైపులకు, అగ్నిమాపక దళం సత్వరం, దయవల్ల మృతి దేహాల కోసం గాలిస్తున్నారు.

శ్రీ బి. ఎస్. మూర్తి

న్యూఢిల్లీ, జనవరి 1— కేంద్ర ఆరోగ్య, కుటుంబనియంత్రణ విద్యుత్ మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి నిన్నటి తేదీ సాయంత్రము హైదరాబాద్ వెడతారు. అయితే లేదీ రాత్రి పది గంటలకు మద్రాసు చేరుకుంటారు.

ఆరవ తేదీ రాత్రి ఎనిమిది గంటలకు హైదరాబాద్ వెడతారు, 11 వ తేదీ సాయంత్రానికి ఇక్కడికు తిరిగి వస్తారు.

"పరస్పర అవగాహన లేమి అన్ని అనర్థాలకు మూలం"

స్కౌట్లు, గైడ్ల భారతీయ సమ్మేళనంలో రాష్ట్రపతి ఉద్ఘాటన

కలకత్తా జనవరి 1—

పరస్పర అవగాహన లోపించడం వలనే ప్రస్తుత ప్రపంచంలో అనేక ఇబ్బందులు ఉత్పన్న మవుతున్నాయని అందువల్ల ఈ సుగుణాన్ని స్కౌట్లు, గైడ్లు అలవరచుకోవాలని రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ నిన్న సలహా ఇచ్చారు.

ఇక్కడికి 30 మైళ్ళ దూరంలోగల కల్యాణిలో అయిదవ అఖిల భారత స్కౌట్లు గైడ్ల సమ్మేళనం ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి జాకిర్ హుసేన్, పరస్పర అవగాహనను మన దేశపు స్కౌట్లు గైడ్లు అలవరచుకుంటే వివిధ వర్గాలు, మతాల వారి మధ్య స్నేహ సుహృద్భావాలను పెంపొందించబడుతుంది అని పాత్రను నిర్వహించి, ఆ విధంగా ప్రపంచ శాంతికి సంతోషకరి పోర్వడగలరని సూచించారు.

ఇట్టి సమ్మేళనాలు స్కౌట్లు గైడ్లలో విస్తృతంగా అవగాహనను పెంపొందిస్తాయని ఆశించారు. స్కౌట్ ఉద్యమం మన దేశంలోని బాలబాలికలలో ఉత్తమ గుణాలను పెంపొందించేదిగా వుండాలని అయిన సూచించారు.

మనదేశం ఎక్కువ ఇబ్బందులను ఎదుర్కొంటున్నదనీ, ఈ ఉద్యమం ద్వారా యువకులు దేశానికి సేవ చయాలని వంటి చిత్తమైన మంచి మత తత్వాలను దేశ సమష్టి ప్రయోజనాల దృష్ట్యా నిబద్ధతకు పాటుపడాలని రాష్ట్రపతి కోరారు.

కర్తవ్య నిర్వహణపట్ల శ్రద్ధ, ఉత్తమ గుణాలు స్కౌట్లు గైడ్ల సంప్రదాయాలని ఇంకా కొనసాగిస్తున్న స్థాయికి తీసుకొని వారిని తీర్చగలరని అయిన ఆశించారు.

గందరగోళం

కల్యాణిలోని విధానసభలో జరిగిన ఈ సమ్మేళనం నుంచి సమావేశం గందరగోళంతో ముగిసింది. రాష్ట్రపతి వచ్చారని వచ్చిన కొద్ది నిమిషాలలో నే జనసందోహం అయినను చూడడానికై ముందుకు త్రోసుకొని రావడంతో పరస్పరం త్రోక్కిసలాడుకున్నారు.

ఈ గందరగోళంలో రాష్ట్రపతి, గవర్నర్ ఇతర ప్రముఖుల ప్రసంగాలు వరుసలకు పనిరాలేదు. గందరగోళంలో పని కార్యక్రమం కొంత రద్దుచేయబడింది రాష్ట్రపతి వచ్చిన 25 నిమిషాల 5 నే హెలికాప్టర్‌లో కలకత్తా వెళ్ళిపోయారు.

మిజో కొండ జిల్లా పరిస్థితి

మెరుగుపడుతున్నదని అస్సాం ముఖ్యమంత్రి వెల్లడి

షిల్లాంగ్, జనవరి 1— మిజోకొండ జిల్లా పరిస్థితి దారుణంగా వున్నదని, ప్రజలు పరిపాలనలోను భద్రతా దళాలతోను సహకరిస్తున్నారని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా నిన్న తెలిపారు.

ఈ జిల్లాను శ్రీ చాలిహా అరు రోజులు పర్యటించి వచ్చారు. మిజో జాతీయ మంత్రిలు పక్షపాతాలు అడుగుతున్న వదిలేయాలని, వారి దుష్ట తర్కాలు తగ్గాయని అయిన అన్నారు. శ్రీ చాలిహా తమ పర్యటనలో మొత్తం 19 స్థలాలకు వెళ్ళారు. తూర్పు పశ్చిమాన్. ఇన్నా సరిహద్దు ప్రాంతాలలో పరిస్థితి ప్రశాంతంగా చూచారు.

అగ్గురు సైనికుల మృతి

డిసెంబర్ 27 వ తేదీ రాత్రి బ్యాంగ్ కె వద్ద మిజో దుండగులు, భారత రక్షణ దళాలకు జరిగిన కాల్పులలో అగ్గురు సైనికులు చనిపోయారు. ఏడుగురు గాయపడినారు భద్రతా దళం వారు గస్తీ తిరుగుతుండగా మిజో దుండగులు వారిపై ఆటోమేటిక్ ఆయుధాలతో కాల్పులను ప్రారంభించారని. వెంటనే భద్రతా దళం వారు ఎదురు కాల్పులు జరిపారని తెలుస్తున్నది. ఈ ఘర్షణలో ఒక మిజో దుండగీడు చనిపోయాడు.

అగ్నిప్రమాదంలో ఏడుగురు పిల్లల మృతి

విలింగ్, ఎల్చిలు వర్షపయా, జనవరి 1— ఇక్కడ నిన్న ఒక రెండంతస్తుల భవనంలో అగ్నిప్రమాదం సంభవించగా. ఏడుగురు పిల్లలు మంటలలో కాలిపోయి మరణించారు. వారందరు నూదేన్ను మొదలుకొని ఏడేళ్ళ లోపు వయస్సు కలవారే.

మొదటి అంతస్థులోని తన పడక గదిలో నిద్రిస్తున్న మరొక బాలుని కాపాడారు.

కారు ప్రమాదంలో అయిదుగురు సోదరుల మృతి

వీరింగింగ్ ట్రాన్స్‌వాల్, జనవరి 1— మొన్న రాత్రి ఇక్కడికి దగ్గరలో తమ కారు మరొక బండితో తీవ్రంగా ఢీకొన్నప్పుడు అయిదుగురు సోదరులు దుర్మరణం చెందారు. రెండవ కారులోవున్న ఒక వ్యక్తి మాత్రం మరణించాడు.

మద్రాసు ఎన్నికల మంత్రి శ్రీ ఎ. ఆర్. నెడుంజెళియన్ డిసెంబర్ 31 వ తేదీన గిండీ పారిశ్రామిక వాటికలో హిందూస్థాన్ ఇన్కు విడిభాగాల ప్రదర్శన ప్రారంభోత్సవం చేశారు.

"1968 సంవత్సరం శాంతికి ప్రతీక కాగలదు"

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ అధ్యక్షుడు ఆశాభావం

న్యూఢిల్లీ, జనవరి 1— అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ అధ్యక్షుడు ఎస్.ఎ గోనార్డ్ నిన్న ఇక్కడ ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 1968 సంవత్సరం లో ప్రపంచంలో శాంతి. సుహృద్భావ వాతావరణం నెలకొనగలదని ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

ప్రపంచంలోని వివిధ దేశాలు, ప్రభుత్వాలు, సంస్థలు సుహృద్భావాన్ని కాపాడించే ప్రజలందరూ సదుద్దేశ్యంతో కార్యక్రమాలను కొనసాగిస్తున్న రెడ్‌క్రాస్ సంస్థకు సహాయపడగలరని కూడా అయిన ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

రూ. 10 లకే రేడియో

పేటకి పెల్చుతో పని చేసే ట్రాన్సిస్టర్ పాకెట్ రేడియో. అన్ని భాగాలకూ గ్యారంటీ



గల జపాన్ తయారీ. ప్రపంచంలో స్థావిరంగా అన్ని ప్రదేశాలనుంచి సంగీతం, వార్తలు వినవచ్చు. మా కొత్త పథకం ప్రకారం రూ. 10 లకే ఈ (ట్రాన్సిస్టర్‌ను మీరు పొందవచ్చు. పాకింగ్, పోస్టేజి రూ. 2.00 అవుతుంది. తొలుతనే ఇచ్చేయండి. .. వి. పి. కి రాయండి. వచ్చిన వెంటనే సొమ్ము వాపసు చేయబడును.

American Trading Agency
Durgiana (R-3) Amritsar

భారత దేశములో ఎక్కువగా ప్రజాదరణ పొందిన డిప్‌కో పంపింగ్ సెట్

DIPCO

మోర్ (ఇండియా) సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్
పోస్టు బాక్సు నెం. 8552, బొంబాయి-1



PEARL/PUB 315/4-DTB

కెరళలో న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపాదన

పరిశీలనలో వున్నట్టు కేంద్రమంత్రి శ్రీ షా వివరణ

న్యూఢిల్లీ, జనవరి 1— న్యూస్ ప్రింట్ ఉత్పత్తికి కేరళలో ప్రభుత్వ రంగంలో ఒక ఫ్యాక్టరీని నెలకొల్పాలనే ప్రతిపాదన పరిశీలనలో కలదని కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ కె. కె. షా నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఒకరోజు పర్యటన నిమిత్తం శ్రీ షా నిన్న ఇక్కడకు వచ్చారు. అయిన విలేకరులతో మాట్లాడుతూ ముడివదార్థాల లభించే అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని చెప్పారు.

రోజుకు 150 టన్నుల ఉత్పత్తి శక్తి గలిగివుండే ఈ ఫ్యాక్టరీకి 18 నుంచి 25 కోట్ల రూపాయల పెట్టుబడి అవసరం కావచ్చునని అయిన అన్నారు.

భారత సాంఘిక సంక్షేమ సంస్థ

మద్రాసు, జనవరి 1— ప్రఖ్యాత పద్మశ్రీ పేత్ర, సాంఘిక శాస్త్రజ్ఞులు ప్రొఫెసర్ ఐ. ఆర్. వాడియా భారత సాంఘిక సంక్షేమ సంఘం 1968-69 సంవత్సరానికి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

గౌరవ ప్రధాన కార్యదర్శిగా ప్రొఫెసర్ పి. ఎస్ కైకోబాద్ ఎన్నికయారు.

ఆకాశవాణి

బుధవారం, జనవరి 3

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, శుభోదయం, 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 బజారు రరలు, 6.55 రామసంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్ వార్తలు. 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, ఫిల్మ్ సంగీతం, 1.00 మహిళాసమాజం, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 వాద్య బృందం 6.30 జానపదగీతాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 పిల్లలకోసం, 8.00 సంగీతోత్సవం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ధ్వనిచిత్రాలు, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణ మన ప్రసారం సమాప్తి.

హైదరాబాద్-ఎ

403.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ॥ 6.30 వందేమాతరం, సుప్రభాతం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.45 సూక్తిముక్తావళి 7.50 జానపదగీతాలు 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళా సమాజం, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు. విదాన సంగీతం, 6.30 వ్యావసాయిక వివరాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.30 సంగీతోత్సవం. 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 సంగీతోత్సవం, రా॥ 10.00 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

289. మీ (1060 కిలోహెర్జ్)

మ॥ 2.00 చిత్రపటే సే, 2.20 సుగంసంగీత్, 2.50 సుగంసంగీత్, రా॥ 10.00 జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, సంగీతగానం, 6.30 నేటి కార్యక్రమ వివరణ, 6.45 సంగీతామృతం, 8.45 చిత్రగానం, 9.45 వాద్య సంగీతం, 10.00 గాత్రం, 10.55 ఆంగ్లంలో వార్తలు మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం, 1.30 వాద్యగోష్ఠి, 1.45 చిత్రగానం, సా॥ 6.00 వీరాపు సంగీతం, 6.15 సంగీతోత్సవం, 7.30 వ్యవసాయదారులకు, 12.00 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

211.3 మీ (1420 కిలోహెర్జ్)

ఉ॥ 6.37 వందేమాతరం సంగీతధ్వని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత సంజరి, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.30 రెండురోజుల మూడు నాటికి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతోత్సవం, 8.00 మద్రాస్ ఎకులే 8.30 వాద్యసంగీతం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

కోపరేటివ్ సంస్థల నిర్వహణ తీరుతెన్నులు

మద్రాసు సహకార మంత్రి శ్రీ మాధవన్ విమర్శ

మధురై, జనవరి 1— రాష్ట్రంలోని వివిధ సహకార సంస్థల అధికారులు సొసైటీలలో సభ్యులుగా చేరాలనుకున్న రైతులకు సభ్యత్వం ఇవ్వకుండా కుంటిసాకు పద్ధతులను కొనసాగించే పక్షంలో కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకితో సహా కోపరేటివ్ సంస్థలను రద్దు చేయడానికి ప్రభుత్వం వెనుకాడబోదని మద్రాసు న్యాయ, సహకారశాఖల మంత్రి శ్రీ ఎస్. మాధవన్ నిన్న ఇక్కడ హెచ్చరించారు.

మదురై జిల్లా కోపరేటివ్ రంగానికి చెందిన బ్యాంకులు, మార్కెటింగ్ సొసైటీలు, యాసిడ్‌సంఘాలు, వ్యవసాయ పరపతి సంఘాల డైరెక్టర్లు, సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కోపరేటివ్ సంస్థలు నిర్వహించబడుతున్న తీరుతెన్నులను పరిశీలించడానికి శ్రీ మాధవన్ చెప్పారు. కోపరేటివ్ సంస్థలలో ఏర్పడిన లోటుపాట్లను సవరించి, అవి ప్రజలకు బాగా సేవ చేసేటట్టు సంస్కరించడమే ఈ కమిటీ నియామకంలోని ప్రధాన లక్ష్యమని అయిన అన్నారు.

పథకంలో తమకు పరపతి సౌకర్యాలు లభించడం లేదనే భావన రైతులలో సర్వసాధారణంగా ఏర్పడిందని అయిన అన్నారు.

వ్యవసాయ పరపతి అవసరాలకోసం రిజర్వు బ్యాంకి పెద్ద మొత్తంలో నిధులను కేటాయించినప్పటికీ అది వెలకొల్పిన కొన్ని నిబంధనలను, షరతులను కోపరేటివ్ సంస్థలు దుర్వినియోగం చేస్తున్నాయని శ్రీ మాధవన్ అన్నారు. తాను తెలుసుకొని చిన్న పట్టులను కోపరేటివ్ సంస్థలు పూర్తిగా ఉపయోగించుకోవడం లేదని రిజర్వు బ్యాంకి అభిప్రాయపడుతున్నదని అయిన అన్నారు.

గ్రామాలలో ఉన్న ప్రతికూలంగా కోపరేటివ్ సంస్థలలో సభ్యురాలుగా ఉండాలని అయిన అన్నారు.

వర్గీకృత ప్రకటనలు

రు 20 లకే ట్రాన్సిస్టరు

ప్రపంచంలోని అత్యుత్తమ స్టేషన్‌లూ వినవచ్చును. మూడు బాండ్లు. మీకిష్టమైన ఈ ట్రాన్సిస్టరు రు 20 లకే సహకార పద్ధతి కింద సంపాదించుకోండి. ఇంగ్లీషులో మీ అర్జీలను మాకే చేయండి.

CEYLON TRADERS (AJ-22)
Post Box 1257, DELHI-6.

ప్రకటన

Roc. No. 100.c 2.67 D/29.12.67

పురపాలక పంపిణీ నుంచి నీరు.

ఈ మధ్యకాలంలో సంభవించిన DT 14 ట్రాన్సిస్టరు మరమ్మతుల నిమిత్తం 15.1.68 వ తేదీ సాయంత్రం గం॥ 4.00 లవరకు నీరు సరఫరా చేసే పురపాలక సంఘ కార్యాలయానికి తెలియజేశాం. వారికి అనుమతి పొందినవారికి గాని తీసుకొనవలసును. అదేరోజున పెండింగులోవున్న పనులు సమయం సాయంత్రం 4.30 గంటలకు పనిచేసి పెండింగు అయిపోయినట్లు పెండింగు పద్దు, పెండింగు పద్దు ఆధారిత పనులు అనేవి పేర్కొనబడి 17.1.68 వ తేదీవరకు పొందబడును. ధ

పల్లెలు:బస్తీలు

నిడదవోలు వార్తలు

ఉపాధ్యాయ సంఘం కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిడదవోలు, జనవరి 1 — నిడదవోలు తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘం కౌన్సిల్ సమావేశం శ్రీ మూర్తి రామమూర్తి పాఠశాలలో మొన్న జరిగినది. సభకు శ్రీ వి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. పశ్చిమగోదావరి జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ పిళ్ళా సుబ్బారావు, ఉపాధ్యక్షులు శ్రీ రాజు ప్రభాకర్ అతిథులుగా హాజరయ్యారు.

నూతన సంవత్సరానికి ఈ కింది కార్యవర్గం సభ్యులను ఎన్నుకున్నారు: శ్రీ వి. సత్యనారాయణ అధ్యక్షులు, శ్రీ ఎం. జి. కృష్ణమూర్తి ఉపాధ్యక్షులు, శ్రీ ఇ. వెంకటలక్ష్మి కార్యదర్శి, శ్రీ ఎం. రాజు సహకార్యదర్శి, మరి 11 మంది సభ్యులు.

శ్రీమూర్తిరాజు జన్మదినోత్సవం

నిడదవోలు, జనవరి 1 — శ్రీ దొడ్డా వీరయ్య ఓరియంటల్ బాలికా పాఠశాలలో జనాబ్ అబ్దుల్ సలాం అధ్యక్షతన శ్రీ లాలా లజపతిరాయ్ న్యాయక వాయిదా ఉన్నత పాఠశాలలో శ్రీ పెన్మెత్స భాస్కరరాజు అధ్యక్షతన ఇటీవల శ్రీ సి.హెచ్. వి.సి. మూర్తిరాజు జన్మదినోత్సవం జరిపారు. ఈ జిల్లాలో సుమారు 21 పాఠశాలల నిర్మాణానికి కారకులైన శ్రీ మూర్తిరాజు సేవలను అనేక మంది కొనియాడారు. హైస్కూలు హెడ్మాస్టర్లు శ్రీ కె. సత్యానందం, శ్రీ అవంచ సూర్యనారాయణమూర్తి వందనాలతో రెండు పాఠశాలలలోను సభలు ముగిశాయి. ఏమ్మెట విద్యార్థులందరికీ మిఠాయిలు పంచారు.

మెడికల్ ప్రాక్టీషనరు

నిడదవోలు, జనవరి 1 — స్థానిక ప్రయివేటు మెడికల్ ప్రాక్టీషనర్లు ఇటీవల డాక్టరు కె. గంగరాజు అధ్యక్షతన సమావేశమై సంఘాన్ని ఏర్పాటుచేశారు. అధ్యక్షులు శ్రీ గంగరాజు వైద్యవృత్తి నియమాలను గురించి ప్రసంగిస్తూ, ప్రయివేటు ప్రాక్టీషనర్లనందరినీ ప్రభుత్వం గుర్తిచేటట్టు కృషి చేయవలెనని చెప్పారు. పంచాయతీ కార్యదర్శి శ్రీ కాళ్ళూరి సూర్యనారాయణ వందనాలతో సభ ముగిసినది.

నియ్యం ధరలు

నిడదవోలు, జనవరి 1 — పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెస్ సమాజ్ వర్కింగ్ చైర్మన్ శ్రీ అట్లూరి సత్యం ఇలా ప్రకటించారు: "నిడదవోలులో నియ్యం ధరలు అరోజుకొకరోజు అతారాన్నాయిస్తున్నాయి. కొత్త రకం అక్కుళ్ళ నియ్యం 18 కుంచములకు ఖర్చు రు. 62 ల నుంచి రు. 65 ల వరకు ఉంటే, అక్కుళ్ళ వాడి నియ్యం ధర రు. 75 ల నుంచి రు 80 ల వరకు ఉన్నది. పేద ప్రజానీకం ఈ పెద్ద ధరలకు తట్టుకోలేక కటకటపడుతున్నారు."

జీవిత భీమా ప్రచారం

నిడదవోలు, జనవరి 1 — జీవిత భీమా కార్పొరేషన్ ఇండియా డివిజన్ వారి నిటి శాఖవారు నిడదవోలులో, ఎరిపర ప్రాంతాలు పుడిపోత్తలపల్లి, కవిలిపల్లి, గ్రామాలలో జీవిత భీమా ప్రాముఖ్యతను, అవసరతను తెలిపే చలన చిత్రాలను ప్రదర్శించారు. ఎల్ఐసి అధికారి శ్రీ వి. ఎస్. అదాయ్యలు ప్రసంగించారు. స్థానిక డెవలప్‌మెంటు ఆఫీసర్లు శ్రీ ఎన్. వి. రామచంద్రాదాయ్యలు, శ్రీ ఆర్. సూర్యనారాయణ, ఏజంట్లు ఈ పథకం ప్రదర్శనకు తగిన ఏర్పాట్లు చేసి, కార్యక్రమాలను జయప్రదం చేశారు.

వీధ్యోలు సభ

నిడదవోలు, జనవరి 1 — ఇక్కడి ఆంధ్రరాష్ట్ర కాటేజిలం సహకార పరిపత్తు డిప్యూటీ రిజిస్ట్రారు, కార్యదర్శి శ్రీ వి. రామమూర్తి, రాజమండ్రి చిన్న పారిశ్రామిక సహకారసంఘం ఆసిస్టెంటు డైరెక్టరుగా ఇటీవల అయిన సందర్భంగా రాష్ట్ర కాటేజిల్లం సహకార పరిపత్తు కార్యాలయంలో వైస్-ప్రెసిడెంటు శ్రీ పి. సీతారామయ్య అధ్యక్షతన మొన్న విధ్యోలు సభ జరిగినది. శ్రీ గోపాలాజు వెంకటానందం, శ్రీ చింతపల్లి వెంకటరత్నం ప్రసంగించారు. శ్రీ టి. కె. రామచంద్రరావు వందనాలతో సభ ముగిసినది.

అట్లపాడువద్ద కాల్వకు వంతెనకై ప్రజల విజ్ఞప్తి

నిడదవోలు, జనవరి — ఇక్కడకు సుమారు మూడు పర్లాంగుల దూరాన మెయిన్ కాల్వకు అవతల ప్రక్కన అట్లపాడు గ్రామం ఉన్నది. ఈ గ్రామంలో ప్రజలందరు ఎల్లరోజు నిడదవోలు రావలసినదే. విజ్ఞానికి, నిడదవోలు అట్లపాడు గ్రామాల మధ్య కాల్వలేకపోతే ఈపాటికి అట్లపాడు నిడదవోలులో కలసిపోయేది. అట్లపాడు ప్రజలు ప్రతిరోజు నిడదవోలు ఇల్లకట్టుపై కాల్వదాటి రావలసివస్తున్నది. ఈఇల్లకట్టుపై గలరద్దీదూస్తే ఏ నిమిషంలోనైనా ప్రమాదం జరుగవచ్చునేనే భయం వేయగలదు.

నిడదవోలు, అట్లపాడుకు మధ్యగల ఈ కాల్వ రేవువద్ద ఒక కాలివంతెన నిర్మించవలసినదని ఈ రెండు గ్రామాల ప్రజలు అనేక సంవత్సరాల నుండి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ కాలి నిడ్డి వలన ఒక్క అట్లపాడు గ్రామానికేకాక ఈ పరిసర గ్రామాలవారికి గూడెం, ముప్పవరం, పుడిపోత్తలపల్లి, కలవచర్ల, వెలివెన్ను గ్రామాలకుకూడా ప్రయోజనకరంగా ఉండగలదు. ఈ నిడ్డి నిర్మాణానికి ప్రభుత్వం అనుమతించి సహాయపడితే ప్రజలు కూడా తమ వాటాలను సంబంధించిన నిధులకు కొంత ఆర్థిక సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రభుత్వం ఈ గ్రామాల ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెటుకొని మెయిన్ కాల్వపై కాలిస్థిడ్డి నిర్మాణానికి తగు కృషి చేయగలదని గ్రామస్థులు నమ్ముతున్నారు.

నవాబ్‌వాలెం సహకారసంఘం

నిడదవోలు, జనవరి 1 — కాదెవల్లి గూడెం తాలూకా నవాబ్‌వాలెం పట్టాల సహకార సంఘానికి ఇటీవల జరిగిన డైరెక్టర్ల ఎన్నికలలో మాధవరం గ్రామం నుంచి శ్రీ వి. శేషామయ్య తిరిగి డైరెక్టరుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరు గత పది సంవత్సరాలనుండి ఈ సహకారసంఘంలో డైరెక్టరుగా ఉంటున్నారు.

ఉచిత నేత్ర శస్త్ర చికిత్స

నిడదవోలు, జనవరి 1 — జిల్లా వైద్యశాఖ ఎండ్. సమ్మెగూడెం ఎంపాయతీ సమితి అధ్యక్షుల సహకారంతో పేదలకు ఉచిత నేత్ర శస్త్ర చికిత్సలు చేశారు. జిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం ఈ కేంపునకు ప్రారంభోత్సవం చేశారు. సుమారు మూడు వందల మందికి ఎరికి పరీక్షలు, 39 మందికి ఆపరేషన్లు చేశారు. లూయిస్ వి ప్రభుత్వం హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టరు ఎం. రామలక్ష్మీరావు డాక్టరు ఎ. అప్పిరెడ్డి సహాయంతో వీటిని నిర్వహించారు.

సమితి అధ్యక్షులు శ్రీ ముళ్ళపూడి కృష్ణారావు, జిల్లా డెవలప్‌మెంటు అధికారి శ్రీ వి. వాసుదేవరావు కలిసి ఏర్పాటుచేసిన దానికి ప్రజల మంచి స్పందనలు ప్రోగుచేసి రోగులు ఎక్కువగా ఉండేట్టు ఏర్పాట్లు కావించారు. జిల్లా ఆరోగ్య వైద్యశాఖ కారి శ్రీ వెంకటరెడ్డి కలిసి సంచరించి సంతృప్తి వెలిబుచ్చారు, కొవ్వూరులోని ప్రభుత్వం హాస్పటల్ డాక్టరు దివిని నిర్వహించడంలో ఎంతో తోడ్పడినారు.

భీమవరం వాణిజ్య మండలి

శాఖల కార్యకర్తల ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, జనవరి 1 — స్థానిక దాండి అప్ కామర్స్‌వారి అధ్యాన్నపున్న సంస్థలో కార్యనిర్వాహక వర్గాలకు ఈ కింద వారు ఎన్నికయారు:

హోటళ్ళు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె. నారాయణ: ఉపాధ్యక్షులు, శ్రీ ఆర్. గురుస్వామి, శ్రీ కె. ఆనందరావు, కార్యదర్శి: శ్రీ ఎం. సత్యనారాయణ, సహాయ కార్యదర్శులు: శ్రీ వి. రామమూర్తి, శ్రీ వి. బొమ్మను పరం. కోశాధికారి: శ్రీ ఎన్. ఎస్. భోజరావు.

జనరల్ మర్చంట్సు అసోసియేషన్ అధ్యక్షులు: శ్రీ తిప్పరి వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు శ్రీ జి. అప్పారావు, కార్యదర్శి: శ్రీ కె. శాస్త్రులు, సహాయ కార్యదర్శి: శ్రీ జి. వి. శేషావతారం, కోశాధికారి: శ్రీ కె. ఎన్. రాజు.

కార్ట్ మర్చంట్సు అసోసియేషన్: అధ్యక్షులు: శ్రీ బొంద సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు: శ్రీ తిప్పరి మంగయ్యగారు, కార్యదర్శి కోశాధికారి: శ్రీ తిప్పరి వెంకన్న గుప్త.

భీమవరం కళాశాల సాంస్కృతికోత్సవాలు

భీమవరం, జనవరి 1 —

స్థానిక దండంతులూరి నారాయణరాజు కాలేజి అధ్యాపకబృందం విద్యార్థులకనేక సర్వాలు చేసిన సాంస్కృతికోత్సవాలు ఇటీవల ముగిశాయి. ప్రయోగ నరసింహశాస్త్రి ప్రిన్సిపల్ ప్రదర్శనలిచ్చారు.

మూడు రోజుల కార్యక్రమాలలో తొలి ప్రవర్తన శ్రీ పత్యనాథ సత్యనారాయణస్వామి, డాక్టరు ఎస్. పి. జోగారావు, డాక్టరు వి. హెచ్. కృష్ణమూర్తి, డాక్టరు వి. పాండురంగారావు ఉపన్యసించారు. శ్రీయుతులు డి. వి. శేషారామస్వామి, డి. ఎ. సోమయాజి, కె. సన్యాసయ్య, పి. సుబ్బారావు, అయా కార్యక్రమాలకు అధ్యక్షులవహించారు.

విద్యార్థులు నాటికలను ప్రదర్శించారు. వీటికి శ్రీయుతులు ఎ. వి. రామానుజం, జె. ఎన్. వెంకటేశ్వర్లు, ఎ. వి. రామానుజం, డి. గోపాలకృష్ణరాజు, డి. సుబ్బారావు, ఎం. లక్ష్మీపతిరాజు, జె. హనుమంతరావు దర్శకత్వం వహించారు. శ్రీ గంటి అప్పారావు పాత్రలకు మేకప్ చేశారు. సోషల్ సర్వీస్ కన్వీనర్ శ్రీ వి. గోపాలకృష్ణరాజు వందన సమర్పణ చేశారు.

భీమవరంలో శ్రీమతి నరసమాంబ జయంతి

భీమవరం, జనవరి 1— స్థానిక మహిళా సమితి స్థానమరాలు శ్రీ రిశేషులు శ్రీమతి కాపుమళ్ళ లక్ష్మీనరసమాంబ 68 వ జయంతి ఇటీవల రాంపేగారేలో జరిగినది. శ్రీ అయ్యగారి సత్యాభిరామయ్య సభకు అధ్యక్షత వహించారు. శ్రీ మంగళంపల్లి సూర్యనారాయణమూర్తి పాటకచేరీ జరిగినది. శ్రీ జగన్నాథస్వామి అభివందనలతో కార్యక్రమం ముగిసినది.

ఆకివీడులో మంచినీటి పథకం

అమలకు పంచాయతీచే లక్ష మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఆకివీడు, జనవరి 1— ఎర్రమగోదావరి జిల్లా, ఆకివీడు పంచాయతీవారు సర్పంచ్ శ్రీ వీరమల్లు రామకృష్ణారావు అధ్యక్షతన ఇటీవల సమావేశమై 1968-69 పంచాయతీ సదర్చిన అమోదించారు.

రోడ్ల నిర్మాణానికి రు. 60 వేలు, మంచినీటి పథకానికి లక్ష రూపాయలు పంచాయతీ నిధులకు, మరొక లక్ష రూపాయలు పంచాయతీ నిధులకు, ఇతర ఖర్చులకు ఉపయోగిస్తారు.

ఉపసర్పంచ్ శ్రీ వల్లి శ్రీలక్ష్మీనరసింహరెడ్డి ఇచ్చిన కొన్ని సూచనలను సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు.

మొత్తం పంచాయతీ ఆదాయం 2,58071.00 ప్రారంభశిల్వ 13,629.00. ఖర్చులు 2,55,078.00 శిల్వ 11,624.00.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ ఎం. జయచంద్రాచార్య కృతజ్ఞత తెలిపారు.

పాతగన్నవరం సమితిలో రహదార్ల అభివృద్ధికి కృషి

బడ్జెట్టులో ఆరు లక్షల కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అంబాజీపేట, జనవరి 1— తూర్పు గోదావరి జిల్లా పాత గన్నవరం పంచాయతీ సమితి సర్వ సభ్యుల సమావేశం ఇటీవలజరిగినది. సమావేశానికి సమితి ప్రెసిడెంటు శ్రీ బోళ్ళ వెంకట సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. వి.డి.ఓ. శ్రీ కె. బలరాముడు సమావేశం వివరించారు.

సమావేశంలో 1966 67 సంవత్సరపు సవరించిన బడ్జెట్, 1967-68 సవరపు బడ్జెట్టు 1968-69 బడ్జెట్టు అందరాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

1967 68 లో రహదార్లకు మూడులక్షల 57 వేల ఖర్చుచేయగా, 1968-69 లో అరు లక్షల 80 వేల కేటాయించారు వైద్య, ఆరోగ్యానికి 1967-68 లో రెండు లక్షల 49 వేలు ఖర్చుచేయగా, 1968 69లో లక్ష 46 వేలు కేటాయించారు. ఇందుకు ప్రత్యేకంగా అటుంబనియంత్రణ పథకాలకు 14 వేల కేటాయింపు జరిగినది. మా 64 వేలఖర్చుతో సమితిలో పి పాతగన్నవరం ముదునూరు, అవిడి, పుల్లేటికుర్రు, పెదపట్నం, అగ్రహారం, ఈపర్రు గ్రామాలలో పటుంబనియంత్రణ ఉపకేంద్రాల భవన నిర్మాణాలు కావించడానికి నిర్ణయించారు.

1967-68 లో వ్యవసాయ పథకాలకు రు. 83,400 లు కాగా, 1968-69 లో రు. 60 600లు మాత్రమే కేటాయించారు, శ్రీ కె. సి. సేమ పథకాలకు 1967-68 లో ఎనిమిది అయిదు వందలు, 1968-69 లో కూడా అంత కేటాయించారు, పశువైద్యశాలలకు భవనాల నిర్మాణం, మరమ్మతులకు రు. 6000లు కేటాయించారు. సమితి కార్యాలయ భవన నిర్మాణాలకు రు. 25 000 లు, సిబ్బంది గృహ వసతికి రు. 35 000 లు కేటాయించు జరిగింది.

మానేపల్లిలో కృత్రిమ పశు సంపర్క కేంద్ర భవనం రు. 35,000 ల అర్చులో నిర్మించడానికి నిర్ణయించారు

ఆత్రేయపురం పాల సహకార సంఘం ఎన్నికలు

అంబాజీపేట, జనవరి 1— కొత్తపేట తాలూకా ఆత్రేయపురం పాల సహకార పరపతి సంఘం ఎన్నికలు ఇటీవలజరిగాయి. డైరెక్టర్లుగా శ్రీయుతులు చిలువూరి అప్పల నోమయాజి, ముదునూరి నాగరాజు, ముదునూరి వెంకటకృష్ణంరాజు, ఇందుకూరి వెంకట కృష్ణంరాజు ముదునూరి నాంబమూర్తిరాజు, ముదునూరి సూర్యనారాయణరాజు పోటీలో నెగ్గారు.

ఎన్నికల పలితాలు ప్రకటించిన వెంటనే శ్రీ ముదునూరి నాగరాజు ప్రెసిడెంటు, శ్రీ చిలువూరి అప్పలనోమయాజు వైస్-ప్రెసిడెంటుగా ఏకగ్రీవంగా డైరెక్టర్లలోర్చు వారు ఎన్నుకున్నారు.

కాదవూరి గ్రామానికి చెందిన శ్రీ ఈదర పలి రామరాజు, శ్రీ గుంటూరు సూర్యనారాయణరాజు ఏకగ్రీవంగా డైరెక్టర్లుగా ఎన్నికయారు.

కొత్తపేట తాలూకా భూమి తనఖా బ్యాంకి

అంబాజీపేట, తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట తాలూకా భూమి తనఖా బ్యాంకి ఎన్నికలు ఇటీవల ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షులు: శ్రీ అయ్యగారి సుబ్బారావు: ఉపాధ్యక్షులు: శ్రీ మంతెన గోపరాజు: కోశాధికారి: శ్రీ గాలిదేవర వెంకటరత్నం: డైరెక్టర్లు: శ్రీయుతులు అజ్జపరపు రామారావు, పంకర్రాజు వీర్రాజు, గోరింట సూర్యనారాయణరాజు, అడ్డగళ్ళ అయ్యరామయ్య, గుడిమెట్ల వెంకటరెడ్డి, రుద్రరాజు కృష్ణంరాజు.

కాకినాడ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకి

అధ్యక్షులుగా శ్రీ పంతం రాజారావు ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, జనవరి 1— ఇక్కడి కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకికి జరిగిన ఎన్నికలలో శ్రీ పంతం రాజారావు, అయన వర్గానికి చెందిన శ్రీయుతులు కె. రామమూర్తి ఎస్. శ్రీనివాసరావు, వై. పద్మరాజు, రాజబాబు అనుపేరుగల పేకేటి వెంకన్న, కె. వెంకట్రావు, జె. సూరారావు, వి. సుబ్బారావు, తోట ఎర్రరాజు, వి. అప్పలరాజు, గాంధి అనే పేరుగల బొల్లి వీరన్న, ఎకిరి రావు అనే పేరుగల వి. సూర్యనారాయణ గెలుపొందారు.

మన్న 13 మంది బ్యాంకి డైరెక్టర్లకు 12 మంది సి. రాజారావు వర్గంవారు ఎన్నికయ్యారు.

ప్రత్యర్థివర్గ నుంచి శంకవరం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ సర్వక్ష వెంకట నరసింహారావు ఎన్నికయ్యారు.

శ్రీ రాజారావు మంత్రి శ్రీ తోట రామస్వామి వర్గానికి చెందినవారు. ప్రత్యర్థివర్గానికి కావలసినట్టుగా శ్రీ ఎం. వీరరాఘవరావు, మాజీశాసనసభ్యులు శ్రీ రేమల్లెతిరుపతిరావు, వడ్డీ ముత్యాలరావు నాయకత్వంవహించారు.

అధ్యక్షులుగా శ్రీ రాజారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

"తెనుగు లెంక" కవితా ప్రతిభ

నరసరావుపేట సన్మాన సభలో ప్రముఖుల ప్రశంస

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట, జనవరి 1— "తెనుగు లెంక" శ్రీ తుమ్మల సీతారామమూర్తి 67 వ జన్మదినోత్సవం స్థానిక శ్రీ వేంకటేశ్వర ఇండస్ట్రియల్ కాలేజి ఆవరణంలో మొన్న పైభవోపేతంగా జరిగింది. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ తోటమూర వేంకటేశ్వరరావు దీపపు నిర్వహించారు.

ఉపయం శ్రీ కృష్ణమూర్తి బృందంవారి మంగళ వాద్యాలతో ప్రారంభమైన పద్మనుకు, సరిపాటి రావుపేట శ్రీ సుబ్బారాయ వాచయణ కళాశాల హిందీ భాధ్యాపకులు పి. వి. రమణారెడ్డి అధ్యక్షత వహించారు. పట్టణపురిగం పంచాయతీ కళాశాలాధ్యాపకులు ఎస్.ఎస్.రాజశేఖరం ప్రారంభగీతం పాడారు.

అధ్యక్షులు తమ తొలి పలుకులలో ఆంధ్రులు తమ సంస్కృతిని మరచి దారి తప్పినప్పుడు తుమ్మలవారు "రాష్ట్ర గానం" వంటి ఉత్తమ కావ్యం రచించి ఆంధ్ర దేశంలో చైతన్యాన్ని కలిగించి ఆంధ్ర రాష్ట్రావతరణానికి దోహదం చేశారని, జాతిపిత గాంధి మహాత్ముని సిద్ధాంతాలను "అత్మకథ", "మహాత్మకథ" ద్వారా సంప్రదాయ బద్ధంగా తెనుగు కవితలో రచించి నవీన ఆంధ్రసాహిత్యంలో గాంధేయ సిద్ధాంత ప్రచారానికి అడుగు వృద్ధికర్త అయారని అభిభాషించారు.

సర్వోదయ కార్యకర్త శ్రీ వటికూటి వేంకటసుబ్బయ్య మాట్లాడుతూ శ్రీ తుమ్మల వారి కవితలు ప్రజలు ఎక్కువగా చదవడమే వారికి చేసే ఘన సన్మానమన్నారు.

వరంగల్ శ్రీ కన్నెకంటి వీరభద్రాదాయ్యలు, మద్దులపల్లి సత్యనారాయణ శాస్త్రి, కోపాన పల్లి లక్ష్మణకవి వారణాశి వేంకటేశ్వరు, ఓగేటి పశుపతి, తొన్నాపల్లి వీరభద్రయ్య, ఎం. హనుమంతరావు, చిట్టిబోయిన కృష్ణమూర్తి, విద్వాన్ వి. ఏలయ్య, కాకరపర్తి వేంకటేశ్వర్లు, ముప్పాళ్ళ నాగేశ్వరరావు, పాములపాటి కోటయ్య, ఉప్పల నాగయ్య, కన్నెకంటి చినలింగదాయ్యలు మొదలైన కవులు, ఎందితులు కవిగారికి అశీర వీరాభినందనలు సమర్పించారు.

పాయంత్రం జరిగిన బహిరంగ సభకు గుంటూరు పాహితి సభ్యుడు ప్రెసిడెంటు డాక్టరు కె. పద్మారావు అధ్యక్షత వహిస్తూ కవిగారి పరిచయం, విద్యాక్షమ పారమ్యత పేపలను కొనియాడారు. పాలపర్తి హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ పెద్ది సత్యనారాయణ తమ ప్రారంభోపన్యాసంలో కవిగారి రచనల ప్రాశస్త్యాన్ని కొనియాడుతూ, అల్పాహారంలో అవల్పార్థాన్ని ఇమిడించగల శక్తిగల వారిలో శ్రీ సీతారామమూర్తి ముఖ్యులన్నారు.

ప్రసిద్ధ సాహిత్య విమర్శకులు శ్రీ నాగళ్ళ గురుప్రసాదరావు కవిగారికి కవిత్వమని గంటలు వేయక రోజు రోజుకు పలువురు పంపి పుటలకు పుటలు వ్రాయుట ఆశ్చర్యకరమైన ఉదేశం, ఉదాత్తమైన వస్తువు, ఉత్తమ సంస్కృతి ప్రకటించే కవిత్వాన్ని శ్రీ తుమ్మలవారు కళారమణీయంగా సృష్టిస్తారని, ఈ యన పరిశ్రమాది కాదని, కొందరు కవులు ప్రాచీనాంధ్ర పైభవాన్ని వర్ణించడంతో ఆగిపోగా వీరు చంద్రోదయం వరి తమ వర్ణించి రాష్ట్ర సిద్ధికై తెలుగు పోరులకు ప్రబోధం కావించి ఉత్తేజం కూర్చారని, రాష్ట్రం వచ్చినంతనే సంతృప్తి చెందక, వచ్చిన రాష్ట్రాన్ని పాలించేవారు ఎలా మెలగవలెనో, రాష్ట్రపౌరులు తమ నడవడికలా దిద్దుకోవలెనో ఎరిగిస్తూ ప్రౌఢమైన పద్యకావ్యంతో "జయగానం" రచించారని, మహాత్ముని జీవితాన్ని తెలుగు దనంతో పంపనలాడేట్టు వారి సన్నిహిత్యం పిరికిదిక్కిన దని వ్యాసుని సంస్కృతి పైభవాన్ని జీర్ణించుకొని తిక్కన భారతం వ్రాసినట్టు సీతారామమూర్తి గాంధి తత్త్వాన్ని మరించి వారి చరిత్రను వృద్ధిచేశారని అయా కృతులు మంచి అనేక విద్యాలను ఉపహరిస్తూ కవిగారి కావ్యాల్ని సమర్థ్యతను ప్రశంసించారు.

శ్రీ వి. వేమారెడ్డి, శ్రీ గద్దె వీరరాఘవయ్య కవిగారి భావనాశక్తిని కొనియాడారు. శ్రీ టి. వేంకటేశ్వరరావు కవిగారికి నూతన వస్త్రాలు విచ్చి ఎత్కరించారు.

శ్రీ సీతారామమూర్తి తమకు గాంధి తత్వం పట్ల వలపెర్పడడానికి కారణాలను వివరించి, తెలుగుజాతి సుఖ దుఃఖాలు, మానవమానాలు తమవిగ భావించి కవితా గానం చేయడంవలనని తాము ప్రజలకు దగ్గరయినట్టు అభిభాషించారు.

వివాహ మహోత్సవం

భీమవరం, జనవరి 1— కిరిశేషులు డాక్టరు రామారావు జేష్ఠపుత్రుడు శ్రీ-వి డాక్టరు నండూరి గజానందరావు తన తమ్ముడు చిరంజీవి విద్యార్థికి ఏలూరుకు చెందిన డాక్టరు వల్లూరి నరసింహారావు షష్ఠమ పుత్రిక భాగ్యవతి శాంతశ్రీని ఇచ్చి ఏలూరులో గతనెల 24వ తేదీ ఉదయం వైదికంగా వివాహంజరిపించారు. పురప్రముఖులు అనేకమంది హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మరి కొంతమంది పంచేకాలు తంపారు.

వీరవాసరం సహకార సంఘం

ఎన్నికలు తీవ్రస్థాయిలో జరిగిన వైనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, జనవరి 1— ఇక్కడకు ఏడు మైళ్ళ దూరాన వున్న వీరవాసరంలో శ్రీ మద్దాల సత్యనారాయణమూర్తి కోటా సహకార పరపతి సంఘం కార్యనిర్వాహక వర్గానికి జరిగిన ఎన్నికలు తీవ్రస్థాయిని అందుకుని జనరల్ ఎన్నికలను కూడామించి పోయినవని అభిజ్ఞులు తెలుపుతున్నారు. రహస్యబ్యాలెటుద్వారా ఎలక్షన్ ఆఫీసరు శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ ఎన్నికలను నిర్వహించారు. 1953 నుంచి ప్రెసిడెంటుగా వున్న శ్రీ మద్దాల శ్రీరంగనాయకులు వర్గానికి శ్రీ జి. శ్రీరామమూర్తి వర్గానికి పోటీ జరిగినది. ఈ సంఘంలో సుమారు నాలుగువేలమంది సభ్యులు మూడు వేల మందికిపైగా ఓటు చేశారు. ఓటరుకు శ్రీరంగనాయకులు వర్గంవారు గెలుపొందినారు.

డైరెక్టర్లు: సర్వశ్రీ శ్రీరంగనాయకులు, గంధి వేంకటాచారి, ఎంతం నరసింహమూర్తి, మిటాపున్నయ్య, యర్రంశెట్టి సూర్యనారాయణ, మోపిదేవి రామారావు, ఆదు గోపాలయ్య, దాదులు పెదర్యాయి, పీతాశెట్టి గోపాలాజు. ఎన్నికలో శ్రీ శ్రీరంగనాయకులును అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

విద్యార్థుల అల్లర్లు

మైసూరు మహారాణి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మైసూరు, జనవరి 1— విద్యార్థుల తమ ఇలాగు, తల్లులుగాను తగినవారుగా యాభైయిలరని మైసూరుమహారాణి త్రిపుర సుందరమణి మొన్న ఇక్కడ పేర్కొన్నారు.

మైసూరు ప్రభుత్వం ఇక్కడ ఏర్పాటు చేసిన శ్రీ విద్యాపదమును ప్రారంభిస్తూ ఆమె ప్రసంగించారు. ఆయుధ గుడు పిల్లలకల్లిగా ఆమె దారికల విద్యార్థుల ఆమె అంతరంగ అసక్తిని కనుగొనారు. ఏవిధము బుద్ధి కుశలతను తెలుసు లోపించడమే విద్యార్థుల ఎస్తుతంగ అల్లర్లకు కారణమని ఆమె అన్నారు.

ఇల్లాలు విద్యావంతురా లయినట్లయితే, కుటుంబం అంతా విద్యావంతులవుతారని రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు శ్రీ జెవూరి పేర్కొన్నారు. ఈ సదస్సు మూడు రోజుల పాటు జరుగుతున్నది.

'సహకార సంస్థలలో దొంగ తూకాలు'

మైసూరు అధికారి అభిప్రాయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మైసూరు, జనవరి 1— మైసూరు తూకాలు, కొలతల అధికారి శ్రీ సయ్యద్ అహ్మద్‌ఖాన్ మొన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ దొంగతూకాలపై విస్తృత ప్రచారం చేయగా కొలతబద్ధ వంద మీటర్లకు ఐదులు 97 మీటర్లే వున్నదని వెల్లడించారు.

సాధారణంగా ఇలాంటి మోసాలు సహకార సంఘాలలోకంటె ఫెయిర్ ధరపోలలోను కోపరేటివ్ స్టోర్సులలో ఎక్కువగుతున్నాయని అయన అన్నారు.

పాట్లాడగా కట్టి అమ్మే వరకులలో ఈ మోసం చాలా గుప్తంగా పుడుతున్నదనిపిస్తుంది అయన అన్నారు.

అమలాపురం మున్సిపల్ కౌన్సిల్ వ్యవహారాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అమలాపురం, జనవరి 1 — అమలాపురం మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గం చైర్మన్ నియమించిన ఒక శాశ్వతిక ఉపాధ్యాయుని ఉద్యోగాన్ని రద్దుపరచవలసిన నిరాకరించడంలో విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. చైర్మన్ చేసిన ఉత్తర్వును కొట్టివేస్తూ ఒక కాంపౌండర్ ఇన్‌స్పెక్టర్ పదవిని కూడా రద్దు చేసింది. పాలకవర్గం ఉపాధ్యక్షుడు కాంగ్రేసుల సూర్యనారాయణ ఈసమావేశానికి అధ్యక్షత వహించారు.

చైర్మన్ మరొక పక్షంగు కొల్లూరి చిన వెంకటరత్నం ఈ సమావేశానికి హాజరయి కాలేదు, రెండు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడినాయి.

హిందీ వ్యతిరేక ఆందోళన

అమలాపురం, జనవరి 1 — కోనసీమలో హిందీ వ్యతిరేక ఆందోళన ప్రారంభమైంది. ఎస్.కె.వి.అర్ కళాశాల విద్యార్థులు అర్థ సంవత్సరం పరీక్షలలో పాల్గొనడం లేదు. కాలి నిర్ణయం లేకుండా సమ్మె జరుపుతామని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి. ఏ. రామేశమను నోటీసు ఇచ్చారు.

విద్యార్థిసంఘం అధ్యక్షులు శ్రీ జి. ఎస్. సోమసుందరమ్ నాయకత్వంలో సైకిళ్ళపై తిరుగుతూ నిరసన తీర్చారు. హిందీ లాంగ్వేజ్ బోర్డులను పోస్టర్లను తొలగించమని, ఏవిమాత్రియేటర్లలో హిందీ చిత్రాలను ప్రదర్శించరాదని కోరారు. పోస్టాఫీసు మొదలగు ముఖ్యస్థలాలలో పోలీసు బందోబస్తు చేయబడింది.

పల్లెలు:బస్తీలు

కాకినాడ: కమర్షియల్ టాక్స్ ఆఫీసరుగా రిజైరయిన శ్రీ బి. రామారావుకు కమర్షియల్ టాక్స్ డిపార్టుమెంటు ఉద్యోగులు ఇటీవల చెప్పారు. అదేరోజు సాయంత్రం కొత్తపేట టి. ఓ. శ్రీ పి. సుందరవదనంకు స్వాగతం చెప్పారు. శ్రీ రామారావు సుగుణాలను అభినందిస్తూ డి. సి. టి. ఓ. శ్రీ మాల్యాద్రిస్వామి, తదితరులు ప్రసంగించారు.

నిడదవోలు: పి. ఆర్. స్కూలు ఆవరణలో డాక్టరు బంధ్యాల భాస్కర శాస్త్రి అధ్యక్షతన నెల్లూరు కేంద్రం నుండి అఖిల భారత ఆయుర్వేద పరీక్షలలో ఉత్తీర్ణులైన పట్టభద్రులకు పట్ట ప్రదానం జరిగినది. శ్రీ పి వెంకటరె

ఎస్. ఎస్. పి. జాతీయ మహాసభ

భాషా తీర్మానంపై చర్చ

తోహయీనగర్ జనవరి 1 — సంయుక్త పోషకులు పార్టీ తృతీయ జాతీయ మహాసభలో నిన్న సాయంత్రం ఇక్కడ ప్రతినిధులు పార్టీ భాషా విధానంపై చర్చ ప్రారంభించారు.

రాజ్యాంగంలో పేర్కొనిన భాషలన్నీ జాతీయ భాషలేనని వాటి మధ్య ఆ విధంగిక సంఘర్షణలు వుండే అవసరం లేదని, వాటి అభివృద్ధి పరస్పరం ఆధారితమని, వాస్తవమైన పోరాటం ఇంగ్లీషుకు దేశ భాషలకు మధ్య అని, ఇంగ్లీషును తొలగించినవుడు ఈ భాషలన్నీ అభివృద్ధి చెందగలవని ఆ తీర్మానంలో వివరించారు.

హిందీయేతర రాష్ట్రాలు కేంద్రంతో ఉత్తర ప్రత్యుత్తరాల సందర్భంలో తమ తమ భాషలతోపాటు ఇంగ్లీషు లేక హిందీ అనువాదాలను ఇతరదాలను కూడా వివరించారు.

పోధనా భాషగా రాష్ట్రాలలో ప్రాంతీయ భాషలను వినియోగించాలని. ఇంగ్లీషు బదులుగా ప్రాముఖ్యంగా వుండాలని మూడ తీర్మానంలో వివరించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగాలకు జరిగే రిక్రూట్‌మెంటుకు హిందీ రాష్ట్రాలవారిని అభ్యర్థులు హిందీతో పాటు మరో దేశ భాష తెలుసుకొని వుండాలని హిందీయేతర ప్రాంతాల అభ్యర్థులకు తమ ప్రాంతీయ భాషతోపాటు హిందీ లేక ఇంగ్లీషులో పరిజ్ఞానం వుండాలని వివరించారు.

భాషా విధానం తీర్మానంపై చర్చ విన్న అసమ్మతంగా మారింది. ఈ తీర్మానంపై చర్చ తీవ్రంగా జరిగింది.

శ్రీ రాజ్‌నారాయణ్ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఆయన ద్విభాషా విధానాన్ని సమర్థిస్తూ ఇప్పటికిన రాష్ట్రాలు మరి కొంతకాలం ఇంగ్లీషును కొనసాగించవచ్చునని అన్నారు.

అజయ్ ముఖర్జీ మంత్రివర్గం బర్తరఫ్‌పట్ల నిరసన

గవర్నరు చెప్పినట్లు వినడానికి ముఖ్యమంత్రి అంగీకరించినందువల్ల ఎత్తివేయబడిన పశ్చిమ బెంగాల్‌లో అజయ్ ముఖర్జీ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయడాన్ని ప్రతినిధులు సమావేశంలో ఖండిస్తూ తీర్మానించారు.

హౌస్ మంత్రివర్గాన్ని తొలగించి యథా స్థితిని పునరుద్ధరించాలని లేదా అసెంబ్లీని రద్దుచేసి రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టి త్వరలో ఎన్నికలు జరిపించాలని ఆ తీర్మానంలో వివరించారు.

క్రీడాభిరామం

మెల్బోర్న్ టెస్ట్:

ఆస్ట్రేలియా ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 329

173 పరుగులకు ఇండియా ఆలౌట్

మెల్బోర్న్, జనవరి 1 — ఇక్కడ ఇండియా, ఆస్ట్రేలియా జట్లకు జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్ట్ పోటీలో, నేడు రెండవ రోజు ఆట ముగిసేసరికి ఆస్ట్రేలియా జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్ల నష్టానికి 329 పరుగులు చేసింది.

అంతకు ముందు ఇండియా జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 173 పరుగులు సాధించి అంతా అవుటయ్యారు.

ఆస్ట్రేలియా జట్టులో సిమ్సన్, లారీలు ఇన్నింగ్స్ ప్రారంభించి భోజన విరామ సమయానికి వికెట్ నష్టపోకుండా 87 పరుగులు చేశారు.

మొదటి ఈ మొదటి వికెట్టు అంత లేనిటి విరామ సమయానికి కొద్ది నిమిషాల ముందు వరకు బ్యాట్ చేసి డబుల్ సెంచరీ సాధించింది. టీ సమయానికి ఒక వికెట్టు (లారీ నష్టానికి 215 పరుగులు చేశారు.

లారీ 100 పరుగులు చేసి ప్రసన్న బౌలింగ్‌లో అవుటయ్యారు.

అంతకుముందు ఇండియా 9 వికెట్లకు 162 పరుగులు గల నిన్నటి స్కోరుతో ప్రారంభించి, 173 పరుగులు చేసి అవుటయింది.

ఎటోడి 75 పరుగులు చేశాడు. ఆర్. వి. దేశాయి 14 పరుగులు (నాటౌట్) చేశాడు. చంద్రశేఖర్ ఒక్క పరుగు చేయకుండానే అవుటయ్యాడు.

నేడు ఆట ప్రారంభమైన తర్వాత మూడవ ఓవర్‌లోనే ఎటోడి అవుటు కావడం జరిగింది.

ఎటోడి మొత్తం 229 నిమిషాలు బ్యాట్ చేసి తన 75 స్కోరులో ఎనిమిది బౌండరీలు సాధించాడు.

రమాకాంత్ దేశాయ్, మెకంజీ విసరిన రెండు బంతులకు బౌండరీలు కొట్టాడు. అయితే, చంద్రశేఖర్ అవుటు కావడంతో ఇండియా ఇన్నింగ్స్ ముగిసింది.

ఇండియా జట్టు 173 పరుగులు సాధించడానికి 291 నిమిషాల సమయం తీసుకున్నది.

ఇండియా జట్టులో అందరికంటె ఎక్కువ పరుగులు చేసినది ఎటోడి (75), తర్వాత మూర్తి (30), ప్రసన్న (14)

ఆస్ట్రేలియా బౌలర్లలో మెకంజీ 21.4 ఓవర్లలో ఏడు వికెట్లు పడగొట్టగా రెన్నీకర్ 15 ఓవర్లు బౌలు చేసి రెండు వికెట్లు తీసుకొన్నాడు. సింప్సన్ ఒక వికెట్ నష్టపరిచాడు

స్కోరు వివరాలు: ఇండియా మొదటి ఇన్నింగ్స్ 173 పరుగులు.

ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్:

సింప్సన్ 109, లారీ 100 క్లిక్ 24 కౌంటర్ 2, బాపెరీ (బ్యాటింగ్) 45, రెడ్‌పాత్ 26, బార్మన్ (బ్యాటింగ్) 0 ఎక్స్‌ట్రాలు 13, మొత్తం 5 వికెట్లకు 329 పరుగులు.

వికెట్ల పతనం: 1.191, 2.-33, 3.248 4 274 5.329.

బౌలింగ్ వివరాలు: దేశాయ్ 5-0-18-0. అబిద్ అలి 12 0-60-0. ప్రసన్న 23.4-84-2, మూర్తి 21-3-101-2, చంద్రశేఖర్ 7-0-35-0, సుబ్రహ్మణ్యం 3.0-18-0.

కేరళ యూనివర్సిటీ ఫిలాసఫీ ప్రొఫెసర్ కొచ్చుమాయ్ మత్తాయ్ దేశంలో ప్రబలుతున్న క్రమశిక్షణా రాహిత్యాన్ని విరసించినట్లు స్వీకరించిన వార్త.

విజయవాడలో ఓపెన్ చెస్ టోర్నమెంటు

విజయవాడ, జనవరి 1 — ఆంధ్ర స్టేట్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఎనిమిదవ తేదీనుంచి ఓపెన్ చెస్ టోర్నమెంటు జరుగుతుంది.

సిస్టమ్ (తొమ్మిది రౌండ్లు) కింద ఈ టోర్నమెంటు నిర్వహింపబడుతుంది. నగదు బహుమతులు ఇస్తారు. పట్టులకు ప్రాముఖ్యతనిస్తారు. ఇతరులు వివరాలకు గౌరవకార్యదర్శికి దరఖాస్తు చేయాలి.

హైకోర్టు సెలవులు

హైదరాబాద్, జనవరి 1 — కొత్త సంవత్సరం సంక్రాంతి సెలవుల సందర్భంలో మూడవ తేదీ నుంచి 12 వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మూసివేయబడి వుంటుంది.

సెలవుకాలంలో తక్షణమే విచారణకు దరఖాస్తులు జనవరి శ్రీ కుప్పుస్వామి జనవరి నాలుగు, తొమ్మిదవ తేదీలలో గురువారం ఉదయం 10.45 గంటలనుంచి కోర్టులో విచారిస్తారు.

అసిస్టెంటు రిజిస్ట్రారు శ్రీ డి. సూర్యారావు ఒకేషనల్ ఆఫీసరుగా వ్యవహరిస్తారు.

అత్యవసరమయిన స్వభావంగల దరఖాస్తులను జనవరి మూడవతేదీ, ఎనిమిదవ తేదీ సాయంత్రం రెండుగంటలకు ముందుగా ఒకేషనల్ ఆఫీసరుకు సమర్పించవచ్చు.

ఆంధ్ర యూనివర్సిటీ మెడికల్ సబ్జెక్టులలో డిప్లొమా పరీక్షలు

వాల్తేరు జనవరి 1 — 1967 డిసెంబరులో మెడికల్ సబ్జెక్టులలో జరిగిన ఈ దిగువ సూచించిన డిప్లొమా పరీక్షలలో ఈ కింది విద్యార్థులు నెంబర్లగల అభ్యర్థులు కృతార్థులయ్యారు.

అనాస్తీసియాలో డిప్లొమా

2342 మాత్రమే

గైనకాలజీ అండ్ అబ్‌స్ట్రెటిక్స్

2346 మాత్రమే.

లారింగాలజీ అండ్ వొటాలజీ

పార్టు I: 2348 మాత్రమే.

ఆప్తమాలజీ

పార్టు I: 2349 2354.

పార్టు II: 2350 మాత్రమే

గుజరాత్ ముఖ్యమంత్రి సభ ప్రాంతంలో అల్లర్లు

ప్రదర్శకులు రాళ్ళు రువ్వగా నలుగురు పోలీసులకు గాయాలు

భావనగర్, జనవరి 1 — ఇక్కడ టౌన్‌హాలులోనికి ప్రదర్శకులు ప్రవేశించకుండా నిరోధించడానికి ప్రయత్నించిన పోలీసులపై గుంపులోనివారు రాళ్ళు రువ్వగా, గతరాత్రి ఒక ఇన్‌స్పెక్టర్‌తోసహా నలుగురు పోలీసులు గాయపడ్డారు.

ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ టౌన్‌హాలులో పౌరాధ్యక్షులు వాణిజ్యమండలి వార్షిక సమావేశంలో ప్రసంగిస్తున్న సందర్భంగా ఈ సంఘటన జరిగింది.

ముఖ్యమంత్రి కారుముందు కొందరు సమూహంతోకలసి ప్రదర్శన జరిపిన సందర్భంలో గుజరాత్ మిలాద కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ సుశోర్ మెతాతోసహా 19 మందిని పోలీసులు కస్టడీలకి తీసుకొన్నారు.

నర్మదా ప్రాజెక్టును అమలుజరపాలని, భావనగర్ — కాశీపూర్ రైలుమార్గాన్ని విస్తరించాలని, చౌకదుకాణాల నుంచి తలకు ఒక కిలోగ్రాము చక్కెర ఎరవేయాలని ప్రదర్శకులు నినాదాలిచ్చారు.

ఈ ప్రదర్శకులు అక్కడనుంచి తిరిగి వెళ్ళిన తర్వాత, ఒక వార్తాపత్రిక కార్యాలయంపైకూడా దాడిచేసి, కొంత నష్టపరచి, గాజు తలుపులు ధ్వంసంచేసినట్లు పోలీసులు తెలియజేశారు.

కేంద్రంతో సుహృద్భావ సంబంధాల స్థాపనకు ఒరిస్సా ప్రయత్నం

ఢిల్లీనుంచి అంతగా ప్రోత్సాహం లభించడంలేదని ముఖ్యమంత్రి సింగ్‌దేవ్ అభిప్రాయం

భువనేశ్వర్, జనవరి 1 — కేంద్ర ప్రభుత్వంతో సుహృద్భావ సంబంధాలు కొనసాగించడానికి ఒరిస్సా ప్రభుత్వం ఎంతగా ప్రయత్నించినప్పటికీ కేంద్రం వైపునుంచి అందుకు ఎటువంటి ప్రోత్సాహం రానందుకు ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ విచారం వెలిబుచ్చారు.

నిన్న ఇక్కడ జరిగిన పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ, పలికాలు పెద్దగా ఇవ్వనప్పటికీ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠకు వలంబించిన ప్రాజెక్టుల మీద భారీఎత్తున వ్యయం చేస్తున్నట్లు తాము అభిప్రాయపడుతున్నామని శ్రీ సింగ్‌దేవ్ చెప్పారు.

రాష్ట్రాలు చేపట్టిన ప్రాజెక్టు అభివృద్ధికి కేంద్రం ఎక్కువ నిధులను సమకూర్చాలని తాము అభిప్రాయపడుతున్నట్లు ఆయన చెప్పారు.

ఆర్థికరంగం అటుంచి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కంట్రోలు విధానంవల్ల కొన్ని కొత్త సమస్యలు ఏర్పడ్డాయని, ముఖ్యంగా కొత్త వంతదార విధానం అందుకు నిదర్శనమని ఒరిస్సా ముఖ్యమంత్రి అన్నారు.

గత జనరల్ ఎన్నికల తరువాత కొన్ని రాష్ట్రాలలో నెలకొన్న కాంగ్రెసేతర ప్రభుత్వాలపట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షతా విధానాన్ని అవలంబిస్తున్నదని చెప్పడం తప్పనని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ సింగ్‌దేవ్ అన్నారు.

శ్రీశైలం, జనవరి 1 — శ్రీశైలం ప్రాజెక్టు సాంస్కృతిక సమితి ఆధ్వర్యాన ఉన్నత పాఠశాల ఆవరణంలో మూడవతేదీ సాయంత్రం 6.30 గంటలకు శ్రీ కె. వి. శ్రీనివాసరావు అధ్యక్షతన శ్రీ నటరాజరామకృష్ణకు సన్మానం జరుగుతుంది.

సౌరాష్ట్రంలో చలి గాడ్పులకు ముగ్గురి మృతి

రాజ్‌కోట్, జనవరి 1 — సౌరాష్ట్రంలో చలి గాడ్పులకు మొత్తం ముగ్గురు మరణించారు. జామ్‌నగర్ పట్టణంలో రైల్వే బ్రిడ్జి సమీపాన ఒక ముసలి పాడు తరిగాడ్పుకు తాళలేక మరణించారు. అతని మృత దేహాన్ని పోలీసులు కనుగొన్నారు.

భావనగర్, లింబ్డిలలో చలి గాడ్పులకు ఇద్దరు మరణించారు. రాజ్‌కోట్‌లో నిన్న ఉష్ణోగ్రత మూడు డిగ్రీల సెంటిగ్రేడుకు దిగివచ్చింది. నిన్న రికార్డయిన గరిష్ఠ ఉష్ణోగ్రత 9.9 సెంటిగ్రేడ్ మాత్రమే.

బులియన్ మార్కెట్

విజయవాడ, జనవరి 1 —

పండి 1 కిలోగ్రాము	485.00
10 గ్రాములు	4.90

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	480.00
పాలకొల్లులో	460.00
అమలాపురంలో	440.00



రంజాన్‌కు ప్రత్యేక కానుక!

నేడే చూడండి!

రాజకుమారి — విజయవాడ

(ఉదయం ఆటతో ప్రారంభం)

హరిహర మహల్ — గుంటూరు

వారకోయీ ఔర్ వహాగాం

డబుల్ రోల్‌లో ఫిరోజ్‌ఖాన్, ముంతాజ్, అమిత, శ్యామ్‌కుమార్, షారాబ్ మోడి.

దర్శకత్వం: యం. సంజీర్ • మ్యూజిక్: ఉషాఖన్నా • ఆంధ్రా సీడెడ్: రాధాకృష్ణ ఫిల్మ్స్



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2 Editor • Narla Venkateswara Rao